



# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

4-4-2026

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 09

సంచిక: 206

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## టెక్స్‌టైల్‌రంగంలో తెలంగాణ అగ్రగామి

### ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి ప్రోత్సహిస్తాం

### చేనేత, ముత్యాలకు పెట్టింది పేరు తెలంగాణ

### ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్

తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉంది. అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా కొనసాగుతోంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యం.

**హైదరాబాద్, ప్రభాత సూర్య** :పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు.. చేనేతలకు జీవితం. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారింది. చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తాం.



2లో



### మరో మూడు రోజులు


## పార్లమెంట్

### 16 నుంచి తిరిగి సమావేశాలు ప్రారంభం

### మహిళా రిజర్వేషన్ ,ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లులపై చర్చ

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లు, ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లు వంటి ముఖ్యమైన బిల్లులను ఆమోదింపజేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్

2లో



### కువైట్ చమురుశుద్ధి

## కర్మాగారంపై దాడి

### డ్రోన్లతో విరుచుకు పడ్డ ఇరాన్

### పెద్ద ఎత్తున మంటలు చెలరేగినట్లు కువైట్ ప్రకటన



### రాఘవచద్దాను తొలగిస్తూ

## ఆప్ నిర్ణయం

### సభలో మాట్లాడే అవకాశం ఇవ్వరాదని లేఖ

### ఆప్ తీరుపై మండిపడ్డ రాఘవ్ చద్దా

### ప్రజా సమస్యలపై గొంతెత్తితే తట్టుకోలేరా?

### వీడియో విడుదల చేసిన రాఘవ్ చద్దా

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** రాజ్యసభలో ఆమ్‌ఆద్మీ పార్టీ ఉపనేతగా ఉన్న రాఘవ్ చడ్డాను ఆ పదవి నుంచి ఆప్ తొలగించడం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై ఆప్ ఎంపీ రాఘవ్ చడ్డా తాజాగా స్పందించారు.

7లో

## కవిత పార్టీ పేరు టీఆర్ఎస్!

### ఆ పేరు ఖాళీగా ఉందన్న కేసీఆర్ తనయ

### ఎవరైనా వాడుకోవచ్చునని వ్యాఖ్య

### 'తెలంగాణ ప్రజా జాగృతి' అని గతంలో ప్రకటన

### కవిత తాజా వ్యాఖ్యలతో సర్వత్రా ఆసక్తి

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన పార్టీ పేరును టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్రసమితి) అని పెట్టనున్నారా! తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలు మాత్రం అందరిలోనూ ఇదే అభిప్రాయాన్ని కలగజేస్తోంది. ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజల్ని కదిలించడంలో, ఆ తరువాత పార్టీగా మారి.. కేసీఆర్ ను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టడంలో టీఆర్ఎస్ అనే పేరు కూడా కీలకపాత్రం పోషించింది. అయితే ఆ తరువాత కేసీఆర్




2లో

### స్కూల్ ఫీజుల నియంత్రణ

## చట్టం చేయాలి

### ఆనాడు మాట్లాడిని రేవంత్

### ఇప్పుడు మాట్లాడడం లేదు

టిఆర్ఎస్ పేరు ఖాళీగా ఉంది..ఎవరైనా వాడుకోవచ్చు

జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు



## గిరిజనుల రిజర్వేషన్లు పెంచాం

### తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం

### ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

2లో



## కేరళంలో రేవంత్ అబద్ధాల ప్రచారం

### ఆరు గ్యారెంటీలపై అబద్ధాలతో మోసం

కెసిఆర్ లాగే అబద్ధాల ప్రచారం అందుకున్న రేవంత్

తెలంగాణలో అమలు చేయని పథకాలను ప్రచారం చేస్తారా

ఇది క్షమించరాని మహాపరాథం...ప్రజలను మోసం చేసే యత్నం

సిఎం రేవంత్ ప్రచారంపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** కేరళంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాల ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించారని, ఇది తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని రేవంత్ పర్యటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రేవంత్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు తెలంగాణలో పూర్తిగా విఫలమయ్యాయని.. ఒక్క పథకం కూడా సమర్థవంతంగా అమలు కాలేదన్నారు. అమలు చేయని పథకాలను

## బిఆర్ఎస్‌లో ఇంటి గొడవలు

### బిజెపిలో రాముడి రాజకీయం

- ఈ రెండు పార్టీలకు తెలంగాణలో కాలం చెల్లింది
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే వందసీట్లు సాధిస్తాం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

# కవిత పార్టీ పేరు టీఆర్ఎస్!

(మొదటి పేజీ తరువాయి)

దానిని బీఆర్ఎస్ గా మార్చిన తరువాత.. ఇప్పుడు టీఆర్ఎస్ ను ఆయన కుమార్తె కవిత తన పార్టీ పేరుగా పెట్టుకునే సూచనలు కనిపిస్తున్నాయి. టీఆర్ఎస్ అంటేనే ఒకప్పుడు గ్రామ గ్రామాన నినదించిన పేరు. వినిపించిన పేరు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి తెలంగాణ ఆవిర్భావం వరకు.. కూడా టీఆర్ ఎస్ తెలంగాణ పల్లె నుంచి పట్నం వరకు ప్రజల నరాల్లో జీర్ణించుకుపోయింది. పూర్తిస్థాయి పేరు పలకడం రానవారు కూడా టీఆర్ఎస్ జపం చేసిన రోజులు ఇంకా గుర్తుండే ఉన్నాయి. అధినేత కేసీఆర్.. అధికారంలోకి వచ్చిన ఏడేళ్ల వరకు టీఆర్ ఎస్ పార్టీయే ఉంది. ఆ తర్వాత.. దానిని బీఆర్ ఎస్‌గా మార్పు చేశారు. అయితే.. ఇప్పుడు ఈ టీఆర్ ఎస్ పేరును వినియోగించుకునే దిశగా కేసీఆర్ కుమార్తె, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం టీఆర్ ఎస్ ఖాళీగా ఉందని, దానిని ఎవరూ వినియోగించుకోవడం లేదని, ఎవరైనా వినియోగించుకునే సౌకర్యం ఉందని కవిత వ్యాఖ్యానించారు. దీనిని బట్టి.. ఆమె స్థాపించబోయే కొత్త పార్టీకి ఈ పేరు పెట్టినా ఆశ్చర్యంలేదన్న వాదన వినిపిస్తోంది. వాస్తవానికి కొన్ని రోజుల కిందట.. కవిత తన పార్టీ పేరును 'తెలంగాణ ప్రజా జాగృతి- అని పెట్టనున్నట్టు తెలిపారు. పేరునే కేంద్ర ఎన్నికల సంఘంలో కూడా నమోదు చేసేందుకు ఇచ్చినట్టు ప్రచారం ఉంది. కానీ, ఇంత లోనే ఆమె తనదైన శైలిలో వ్యూహం మార్చినట్టు తెలుస్తోంది. తెలంగాణ జాగృతి కంటే.. టీఆర్ఎస్ పేరు ఇప్పటికే ప్రజలకు చేరువైన నేపథ్యంలో ప్రజల నాలుకలపై ఒకప్పుడు పెద్ద ఎత్తున కదలాడిన పేరు కూడా కావడంతో ఆ పేరునే ఆమె ఓన్ చేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ విషయాన్ని నర్మగర్భంగా చెప్పుకొచ్చిన కవిత.. -పాత పేరు, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తా- అని వ్యాఖ్యానించారు. టీఆర్ఎస్ పేరు ఫ్రీ అయిందని అన్నారు. ఈ పేరును ఇప్పుడు ఎవరైనా వాడుకోవచ్చని వ్యాఖ్యానించారు. అయితే.. తాను తీసుకుంటున్నట్టుగా ఆమె స్పష్టం చేయలేదు. ఇదిలావుంటే.. ఆచార్య జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే తమ పార్టీ నడుస్తుందని కవిత వెల్లడించారు. తాము ఏ బీహార్‌కు చెందిన వ్యక్తుల సలహాలను తీసుకునేది లేదన్నారు. సో.. దీనిని బట్టి కవిత పార్టీ టీఆర్ ఎస్ అయ్యే అవకాశం ఉందన్న చర్చకు తెరలేచింది.



# టెక్స్‌టైల్‌రంగంలో తెలంగాణ అగ్రగామి

పర్యావరణ పరిరక్షణెళి మా తొలి ప్రాధాన్యం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన టెక్స్‌టైల్ రంగ ప్రముఖులకు స్వాగతం పలుకుతూ, తెలంగాణను ప్రపంచ వస్త్ర రంగ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వ దార్శనికతను పంచుకున్నారు.తెలంగాణకు వస్త్ర రంగంతో ఉన్న చారిత్రక అనుబంధాన్ని గుర్తుచేశారు. భారతదేశానికి అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర ఉంది. తెలంగాణ గర్వంగా చెబుతోంది.. టెక్స్‌టైల్ మన డిఎన్ఎలోనే ఉంది. నిజాం కాలంలోనే ప్రపంచ నలుమూలల నుండి వ్యాపారులు హైదరాబాద్ కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారు అని ఆయన పేర్కొన్నారు. కేవలం పరిశ్రమగానే కాకుండా, ఇది లక్షలాది మందికి జీవనాధారమని.. పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, వరంగల్ దుర్రీస్ వంటివి మన సంస్కృతికి ప్రతీకలని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047' గురించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిపై స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను వివరిస్తూ, 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను సీఎం ప్రకటించారు. ఇందులో భాగంగా 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యం అని పేర్కొన్నారు. ఇంకా 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాలోనే టెక్స్‌టైల్ రాజధానిగా మార్చడమే మా సంకల్పం అని అన్నారు. అలాగే వరంగల్‌లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పత్తి నాణ్యతకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, పత్తి ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారులకు ఆయన పిలుపునిస్తూ.. 'మీకు విజన్ ఉంటే, మేము మీకు సరైన భాగస్వాములం. మౌలిక సదుపాయాలు, భూమి, విద్యుత్, నీరు, వేగవంతమైన అనుమతులతో పాటు ప్రపంచ స్థాయి విధానాలను మా ప్రభుత్వం అందిస్తుంని అంటూ హామీ ఇచ్చారు. డీప్ టెక్, ఫార్మా, ఏరోస్పేస్ వంటి రంగాల్లో ఇప్పటికే ముందంజలో ఉన్న తెలంగాణ, ఇప్పుడు టెక్స్‌టైల్ ఎకోసిస్టమ్ ను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. మరోవైపు హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచ సినిమా నిర్మాణ కేంద్రంగా ఎదుగుతోందని, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలు ఇక్కడ స్టూడియోలను ప్రారంభించడాన్ని ఆయన ప్రస్తావించారు. టాలీవుడ్, బాలీవుడ్ మాత్రమే కాక హాలీవుడ్ కూడా హైదరాబాద్ ను కేంద్రంగా చేసుకుంటున్న తరుణంలో సినిమా రంగానికి అవసరమైన ఫ్యాషన్ ను కూడా తెలంగాణ నుంచే అందించేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ 'గ్రీన్ టెక్స్‌టైల్ హబ్' లను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.

## గిరిజనుల రిజర్వేషన్లు పెంచాం

**నారాయణపేట, ప్రభాత సూర్య :**గిరిజనులకు ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ని 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనతా ఆయనకే దక్కుతుందన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం బావోజీ జాతరకు మాజీ మంత్రులు హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..'లోక్ మసంద్ మహారాజ్ జాతరకు రావడం సంతోషంగా ఉంది. ఈ ప్రాంతానికి రూ.8 కోట్లతో బ్రిడ్జి వేయించింది మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి. ఈ దేవాలయ అభివృద్ధికి, గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో చేశారు. మా తండాలో మా రాజ్యం అంటే ఎవ్వరూ పట్టించుకోలేదు. తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌ది. అన్ని రంగాల్లో కేసీఆర్ వారికి రిజర్వేషన్లు తెచ్చారు. గిరిజనులకు ఇప్పుడు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా. ఎస్సీ, ఎస్టీలకు డిక్లరేషన్ ఇచ్చి వారు చేసిందేమీ లేదు. రూ.2,730 కోట్లు ఎస్టీలకు బ్జడెట్‌లో పెట్టి కేవలం రూ.50 కోట్లే ఖర్చు చేశారు.గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.. ఒక్కరికీ ఇవ్వలేదు. పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తున్నారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వేల కోట్లు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు కూడా ఇవ్వడం లేదని ఆక్షేపించారు. సంత్ సేవాలాల్ కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఎస్టీల ఓట్లు కావాలిగానీ, వాళ్ల సంక్షేమం పట్టించుకోరా?అని ప్రశ్నించారు. కేరళలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేశామని బడాయి మాటలు చెబుతున్నారని విమర్శించారు.

మా లంబాడీలను దగా చేశారు. సీఎం రేవంత్, ఆయన మనుమడు ఫుట్ బాల్ ఆడేందుకు డబ్బులు ఉంటాయి కానీ ఎస్టీలకు ఇచ్చేందుకు లేవా?. లగచర్లలో లంబాడీల భూములు గుంజుకుని సీఎం రేవంత్ రెడ్డి వారిని జైలులో పెట్టారు. ఇక్కడ చేసింది చాలదని కేరళకు పోయి గొప్పలు చెబుతున్నారు. ఇంట్లో ఈగల మోత అంటే కేరళపోయి పల్లకీల మోత అన్నట్లు ఉంది. కొడంగల్ నియోజకవర్గంలో ఏ గ్రామంలో రుణమాఫీ వంద శాతం జరిగిందో రేవంత్ చూపించాలని సవాల్ చేశారు.

## కేరళంలో రేవంత్ అబద్ధాల ప్రచారం

అమలు చేసినట్టు చెప్పడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని మండిపడ్డారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశామని, కావాలంటే కేరళ ప్రజలు వచ్చి చూడాలని చెప్పడం విడ్డూరం ఉందని అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది సాధారణ అబద్ధం కాదని.. ప్రజలను మోసం చేసే ప్రయత్నమని కిషన్ రెడ్డి ఆగ్రహించారు. సీఎం రేవంత్ రెడ్డివి మోసం చేసే రాజకీయాలు. గతంలో కేసీఆర్ ఎలా హామీలు ఇచ్చి అమలు చేయలేదో, ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే మార్గంలో నడుస్తున్నారు. అమలు చేయకపోయినా 'చేశామని అనుకోండి' అనే ధోరణి ప్రమాదకరం అని హెచ్చరించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పారు, ఇచ్చారా?. పెన్షన్లు రూ.2,000 నుంచి రూ.4,000 చేస్తామని, దివ్యాంగులకు రూ.3,000 నుంచి రూ.6,000 చేస్తామని చెప్పారు, అమలు చేశారా?. దళిత కుటుంబాలకు రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు.. ఇచ్చారా?. బీసీలకు రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని చెప్పారు.. రెండు సంవత్సరాల పాలనలో ఒక్క ఏడాది కూడా రూ.20 వేల కోట్లు ఇవ్వలేకపోయారు. ఇవన్నీ కేరళ ప్రజలకు చెప్పగలరా?. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయకపోవడం మోసమైతే.. అమలు చేశామని చెప్పడం మరింత పెద్ద మోసం. తప్పుడు ప్రచారం, అబద్ధాలు చెప్పడం ప్రజలను దగా చేయడమేని అన్నారు. తెలంగాణలో పెళ్లయిన ఆడబిడ్డలకు తులం బంగారం ఎక్కడ?. ఉచిత ఎలక్ట్రిక్ స్కూటర్లు ఎక్కడ?. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ?. నిరుద్యోగ భృతి ఎక్కడ?. ఈ హామీలన్నీ ఎక్కడికి పోయాయి?. ఇవన్నీ చేయకపోయినా.. గ్యారెంటీలు అమలు చేశామని కేరళంలో రేవంత్ రెడ్డి చెప్పడం ఎంత పెద్ద మోసమో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ మాటలను నమ్మకండి. ఇప్పటికే లెఫ్ట్ పార్టీలు కేరళం ప్రజలను మోసం చేశాయి. గత 10 సంవత్సరాలుగా అభివృద్ధిని అడ్డుకున్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ వస్తే అవినీతి మరింత పెరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి మాటలకు కేరళంలో విలువ లేదు. ఆయన ఎందుకు అక్కడికి వెళ్లారో అందరికీ తెలుసు. తెలంగాణ నుంచి డబ్బులు పంపుతున్నారనే అనుమానాలు ప్రజల నుంచి వస్తున్నాయి. అందుకే ఆ పార్టీ నాయకులను అక్కడికి పిలుస్తున్నారు.

## బిఆర్ఎస్‌లో ఇంటి గొడవలు

**మంచిర్యాల, ప్రభాత సూర్య :** తెలంగాణ రాజకీయాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని ఆయన అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో కాంగ్రెస్ నేతలతో భేటీ అయిన ఆయన.. ఈ మేరకు ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని రకాల కుట్రలు పన్నినా.. కాంగ్రెస్‌పై ప్రజలకు ఎంతో నమ్మకం ఉంది. అందుకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కొంత కాలంగా అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. కేసీఆర్ కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కవిత వేరు కుంపటి పెట్టుకోవడంతో బీఆర్ఎస్ పరిస్థితి రోడ్డున పడిందన్నారు. పార్టీలో కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాలకు దూరమై.. కేవలం తన ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఆయన అసెంబ్లీకి కూడా రావడం లేదు. ఇలాంటి పరిస్థితిలో బిఆర్ఎస్ రోజురోజుకు దిగజారుతోందని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ.. దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు అడుగుతోంది. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు.. అందుకే ఆ పార్టీని దూరం పెడుతున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుంది. రాష్ట్రంలో 100 సీట్లు ఖాయం' అని అన్నారు. బీజేపీ కులం, మతం పేరుతో రాజకీయాం చేస్తోందని..ఆ పార్టీకి తెలంగాణలో స్థానం లేదని విమర్శించారు. రాముడేమైనా బీజేపీ జాగీరా....వాళ్ల పార్టీల సభ్యత్వం ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేనట్టుగా తెలంగాణలో ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. సన్నబియ్యం పథకం దేశంలోనే చారిత్రాత్మకమన్నారు.

### స్కూల్ ఫీజుల నియంత్రణ

## చట్టం చేయాలి

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** రాష్ట్రంలో స్కూల్ ఫీజుల గొడవ నడుస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 39,640 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. వీటిలో 12,061 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. సీబీఎస్సీ సెంట్రల్ సిలబస్ ఉన్న స్కూల్స్‌లో 25 నుంచి 30 శాతం ఫీజులు పెంచి ఇప్పటినుంచే వసూలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ఉన్నప్పుడు ఫీజు నియంత్రణ చట్టం చేయాలని రేవంత్ రెడ్డి పదే పదే మాట్లాడారని గుర్తుచేశారు. ఎవరెంత తిన్నారంటూ అసెంబ్లీలో చర్చ చేసుకున్నారే తప్ప ఫీజుల నియంత్రణపై మాట్లాడలేదని విమర్శించారు. ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించి ఫీజు నియంత్రణ చట్టం వెంటనే తేవాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఫీజులను పెంచుతున్నాయే తప్ప టీచర్లకు మాత్రం జీతాలు పెంచరని విమర్శించారు. ప్రైవేట్ కాలేజీల్లో ఆహార నాణ్యతను ప్రభుత్వం పట్టించుకోదా అని ప్రశ్నించారు. ప్రైవేట్ పాఠశాలలు, ఆసుపత్రులను సీఎం ప్రారంభిస్తున్నారని... వాళ్ళ దోపిడిని ఎంకరేజ్ చేస్తున్నారా అంటూ నిలదీశారు. ప్రైవేట్ స్కూల్స్ దోపిడీని కంట్రోల్ చేయాలని ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే స్కూల్స్ ముందు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. 'అన్ని శాఖలకు ముఖ్యమంత్రే మంత్రిగా ఉండటం మన కర్మ' అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో తనను నిజామాబాద్‌కు పరిమితం చేశారని అన్నారు. ఆంధ్రా, నార్త్ ఇండియా వాళ్ళు ఇక్కడ విద్యా సంస్థలు నెలకొల్పినా తెలంగాణ వాళ్ళకే అవకాశం ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు.అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని.. అధిక ఫీజుల వసూళ్లను కట్టడి చేయాలని కోరారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాత పేరు, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరు ఫ్రీ అయిందని.. ఇప్పుడు దాన్ని ఎవరైనా వాడుకోవచ్చన్నారు. ఆచార్య జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే తమ పార్టీ నడుస్తుందని చెప్పారు. తమ పార్టీకి బిహార్ సిద్ధాంతకర్త అంటూ ఎవరూ లేరన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం నిద్రావస్థలో ఉందని విమర్శించారు.

## మరో మూడు రోజులు పార్లమెంట్

సమావేశాలను పొడిగించేందుకు ప్రయత్నిస్తోంది. గురువారం బడ్జెట్ సమావేశాల రెండో దశ ముగిసిన తరువాత పార్లమెంట్ నిరవధికంగా వాయిదా పడుతుందని భావించారు. అయితే, సభా కార్యకలాపాలు ముగిసిన తరువాత, ఈ నెల 16న ఉదయం 11 గంటల వరకు సభ వాయిదా పడుతుందని అధికారిక ప్రకటన వెలువడింది. లోక్‌సభ, శాసనసభలలో సీట్లను పెంచేందుకు, మహిళా రిజర్వేషన్లను అమలు చేసేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించేందుకే సమావేశాలను పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అదే సమయంలో విమర్శలు ఎదుర్కొంటున్న ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లును కూడా ఆమోదించితీరాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లుపై పార్లమెంట్ లోపల, వెలుపల భారీ నిరసనలు వెల్లువెత్తిన సంగతి విదితమే. కేరళం శాసనసభ ఎన్నికల ముందు ఈ బిల్లు ఆమోదం పొందితే బిజెపికి పెద్ద ఎదురుదెబ్బ తగులుతుందని కూడా కేంద్ర ప్రభుత్వం గ్రహించింది. కేరళలో ఎన్నికల తరువాత పార్లమెంట్ తిరిగి సమావేశమవుతుంది. ఈ పరిస్థితుల్లో, ప్రత్యేక సమావేశంలో ఎఫ్‌సిఆర్ఎ బిల్లును కూడా ఆమోదిస్తారన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మహిళా రిజర్వేషన్లను అమలు చేయడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణలను ఎలా అమలు చేయాలన్న ప్రతిపక్షాల ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఇంకా సమాధానం ఇవ్వలేదు. రాజ్యాంగ సవరణను ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపక్షాల మద్దతు కూడా అవసరం. అయితే, అఖిలపక్ష సమావేశం నిర్వహించడానికి గానీ, ప్రతిపక్షాల సందేహాలకు వివరణ ఇవ్వడానికి గానీ కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తన సొంత ప్రయోజనాలకు అనుగుణంగా రిజర్వేషన్లను అమలు చేయడానికి ప్రయత్నిస్తోందన్న అనుమానం వ్యక్తమవుతోంది. లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య పెంపు, మహిళా రిజర్వేషన్ చట్టం సత్వర అమలు వంటి కీలక బిల్లుల కోసం మూడురోజుల పాటు సమావేశాలు కొనసాగే అవకాశాలున్నాయని, ఈ విషయాన్ని విపక్షాలకు ప్రభుత్వం తెలిపిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మహిళా రిజర్వేషన్ కోటా అమలు బిల్లుపై, జనగణనతో నియోజకవర్గాల పునర్విభజనకు ఉన్న లంకెను విడదీయడంపై విపక్షంతో ప్రభుత్వం లోపాయికారీ సంప్రదింపులు జరుపుతోందని తెలుస్తోంది. కేంద్ర సాయుధ పోలీసు దళాల (సీఏపీఎఫ్‌ల)కు ఒకే విధమైన ఉద్యోగ నిబంధనలు ఉండేందుకు ప్రతిపాదించిన బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. రాజ్యసభ ఆమోదించి పంపిన ఈ బిల్లును లోక్‌సభ కూడా మూజువాణి ఓటుతో ఆమోదించింది.

## కువైట్ చమురుశుద్ధి కర్మాగారంపై దాడి

కువైట్ సిటీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. శుక్రవారం కువైట్ లోని ప్రధాన చమురుశుద్ధి కర్మాగారం మినా అల్-అహ్మదిపై ఇరాన్ డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో ఆ ప్రాంతంలో భారీఎత్తున మంటలు చెలరేగినట్లు కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రకటించింది. మంటలు అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొంది. ఈ దాడిలో ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదని తెలిపింది. ప్రపంచంలోని అతిపెద్ద చమురు శుద్ధి కర్మాగారాల్లో మీనా అల్-అహ్మది ఒకటి. కువైట్ చమురు ఉత్పత్తికి ఇది చాలా కీలకం. మీనా అల్-అహ్మది కర్మాగారం నుంచి రోజుకు 3,46,000 బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తారు. దాదాపు లక్షల బ్యారెళ్ల మేర డీజిల్, ఇతర శుద్ధి చేసిన ఇంధనాలను ఆసియా, యూరప్‌లోని మార్కెట్లకు ఎగుమతి చేస్తూ.. ప్రభుత్వానికి కీలకమైన ఆదాయ వనరుగా నిలుస్తోంది. ఈ కర్మాగారం లేకపోతే అక్కడ ఉత్పత్తి అయ్యే చమురును శుద్ధి చేయలేక బావులను మూసివేయాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. ఇక్కడినుంచి భారత్‌తో సహా ఇతర ప్రపంచదేశాలు చమురు దిగుమతి చేసుకుంటాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రస్తుతం భారత్.. కువైట్ నుంచి చమురు దిగుమతులు నిలిపివేసింది. జాతీయ ఆయిల్ కంపెనీపై డ్రోన్ దాడి జరిగినట్లు కువైట్ న్యూస్ ఏజన్సీ శుక్రవారం పేర్కొంది. దీంతో పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని తెలిపింది. ఉదయం మినా అల్-అహ్మదీ ర్గి÷నైరీ లక్ష్యంగా డ్రోన్ దాడి జరిగిందని కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ (కెపిసి) మీడియాకు తెలిపింది. ఫలితంగా పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని, అత్యవసర బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని పేర్కొంది. గల్ఫ్ భూభాగంపైకి ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్‌లను వైమానిక రక్షణవ్యవస్థ సమర్థవంతంగా అడ్డుకుంటుందని కువైట్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది.

# దొడ్డి కొమురయ్య 99 వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 03(ప్రభాత సూర్య):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు సంస్థాన్ నారాయణపూర్ మండలం కేంద్రంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహా కురుమ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమని ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలలో పాలుగోన్నారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ నాడు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆమహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నాం అని అన్నారు .ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి నర్సింహ, ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య యాదవ్,కుమ్మరి హక్కుల పోరాట



సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సిలివేరు అంజయ్య, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, కొత్తగూడెం గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ గణం శివ శంకర్, కలకొండ సంజీవ, పల్లె గోపాల్ రెడ్డి, శికిలమెట్ల ప్రభాకర్, బైకని నరేంద్ , రహీమ్ షరిప్, మందుగుల బాలకృష్ణ, పాశం రాములు ,గునిగంటి రాజు, ఇదే మల్లయ్య, కొండ రవి,రసాల యదయ్య, వడ్డే పల్లి శివప్రసాద్,ఎండీ అర్షద్ , తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య పాత్ర కీలకం..

### కురుమ సంఘం మండల, పట్టణ అధ్యక్షులు బండ పర్వతాలు, ఎగ్గిడి శ్రీశైలం .....

**ఆలేరు ఏప్రిల్ 3 ప్రభాత సూర్య :** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో దొడ్డి కొమరయ్య 99వ వర్ధంతి సందర్భంగా కురుమ సంఘం అధ్యక్షుడు బండ పర్వతాలు, పట్టణ అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రభావశీలిగా నిలిచారని కొనియాడారు. ఆనాటి దేశముఖ్ ల అసంబద్ధ పాలనకు వ్యతిరేకంగా అత్యంత ధైర్య సాహసాలతో పోరాటం జరిపారని గుర్తు చేశారు. కొమురయ్య పోరాట స్ఫూర్తితో తెలంగాణలో అనేక ప్రజాస్వామిక ఉద్యమాలు జరిగాయని అన్నారు. ఈ ఉద్యమాలకు దొడ్డి కొమరయ్య పోరు పటిమ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. మహనీయుల కృషిని స్మరించుకునేందుకు నేటితరం వారికి ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆకాంక్షలతో ప్రభుత్వం మహనీయుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. మహనీయులు బాటలో నడుస్తూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడడటమే మనం వారికి అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘ నాయకులు కౌన్సిలర్ జూకంటి సంపత్, బీజన భాస్కర్, జెట్టా సిద్దులు, జెల్లి నరసింహులు, మంగ నరసింహులు, జూకంటి ఉప్పలయ్య, పేరపు రాములు, పీక్క శ్రీనివాస్,ఎగ్గిడి అబ్బులు, జూకంటి శ్రీనివాస్,ఎగ్గిడి రవి,ఎగ్గిడి శ్రీను, చిన్నం యాదగిరి, బాల్దే రాములు ,కూళ్ళ సిద్ధులు, బండి నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## ఫీజులు విద్యార్థుల నుండే వసూలు చేసుకోండని హై కోర్టు తీర్పు బాధాకరం

### ఫీజు రీయింబర్స్మెంట్ రద్దు చేసే ఆలోచనలో భాగంగానే తీర్పు

### బీసీ జెఏసి రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్



**మిర్యాలగూడ , ఏప్రిల్ 3:-( ప్రభాత సూర్య) :** ఫీజు రీయంబర్స్మెంట్ పై రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పు బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు గొడ్డలి పెట్టు లాంటిదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. తీర్పు చాలా బాధాకరమని తీర్పును పునసమీక్షించాలని ఆయన హైకోర్టును కోరారు. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పేద మధ్య తరగతి విద్యార్థులు ప్రస్తుతం చదువుకునే పరిస్థితి ఉందా అని అన్నారు. పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఫీజు రీయాంబ్బర్స్మెంట్ ఎత్తివేసే కుట్రలో భాగంగానే తీర్పు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపాయలు దోచి పెడుతుంది గాని విద్యార్థులు చదువుకోవడానికి డబ్బులు ఇస్తానికి మాత్రం మనసొప్పడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆ మాత్రం ఖర్చు పెట్టకపోవడం బాధాకరమన్నారు.

## ప్రజా ఉద్యమాల నిర్మాణానికి తోడ్పాటు నివ్వాలి

**తుర్కపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతసూర్య:** ప్రజా పోరాటాలను బలోపేతం చేయడానికి భారత కమ్యూనిస్టు పార్టీకి అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక సహకారం అందించి ప్రజా ఉద్యమాల నిర్మాణానికి తోడ్పాటు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ అన్నారు .శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో ఆవిర్భవించి 100 సంవత్సరాలు దాటిన నేపథ్యంలో మతోన్మాద, కార్పొరేట్ కబంధహస్తాల నుండి దేశాన్ని విముక్తి చేసి సమ సమాజ స్థాపన కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. కార్మికులు రైతులు, మహిళలు ,విద్యార్థులు, యువజనలు తదితర సంఘాలను నిర్మించి వెట్టి చాకిరి నిర్మూలనకు, కార్మికులు, కర్షకులను దోపిడీ నుండి విముక్తి చేయడానికి సిపిఐ పోరాటం సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సిల్వర్ దుర్గయ్య, మండల సహాయ కార్యదర్శి గుంటుపల్లి సత్తయ్య, మండల కార్యవర్గ సభ్యులు మన్నోజు సిద్ది నరసింహ చారి, దుడుక లక్ష్మీనారాయణ పాల్గొన్నారు



## అమరవీరుడు దొడ్డి కొమరయ్య ఆశయ సాధనే లక్ష్యం

### బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహా కురుమ

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 03(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో దొడ్డి కొమురయ్య విగ్రహం వద్ద బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహా కురుమ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య కురుమ 99 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీసీ సంఘం నాయకులు, కురుమ సమాజ ప్రతినిధులు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ....దొడ్డి కొమురయ్య కురుమ తెలంగాణ రైతాంగ సాయిదా పోరాటంలో తొలి అమరుడు గా చరిత్రలో నిలిచారని తెలిపారు. రైతుల హక్కులు సామాజిక న్యాయం సమానత్వం కోసం చేసిన పోరాటం తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన తొలి దశ మలిదశ ఉద్యమం దొడ్డి కోమరయ్య పోరాటం స్ఫూర్తితో సాగిందని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడం ప్రతి ఒక్కరు బాధ్యత అని అన్నారు.అనంతరం ఆయన జీవిత చరిత్ర, తెలంగాణ రైతాంగ పోరాటంలో చేసిన త్యాగం, అణగారిన వర్గాల కోసం చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు.దొడ్డి కొమురయ్య బహుజన సమాజానికి గర్వకారణమని,



ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాన హక్కులు, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమురయ్య త్యాగాలను స్మరించుకుంటూ బిసి సంక్షేమ సంఘం ఎల్లప్పుడూ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడుతుందని గణం నర్సింహ కురుమ తెలిపారు.దొడ్డి కొమురయ్య అమరుడికి జోహార్లు అంటూ నినాదాలు చేశారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నర్సింహ, మాజీ ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య యాదవ్,కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సిలివేరు అంజయ్య, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, కొత్తగూడెం గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ గణం శివ శంకర్, కలకొండ సంజీవ, పల్లె గోపాల్ రెడ్డి, శికిలమెట్ల ప్రభాకర్,బైకన్ నరేందర్ యాదవ్, రహీమ్ షరిప్, మందుగుల బాలకృష్ణ,పాశం రామ్,గునిగంటి రాజు, ఇదే మల్లయ్య, కొండ రవి, రాసాల యాదయ్య, వడ్డేపల్లి ప్రసాద్, హర్షద్ద, తదితరులు పాల్గొన్నారు.

## మానవాళికి మార్గదర్శకం ఏసు క్రీస్తు జీవితం

### పాస్టర్,వేముల.జెకర్యా-ఎలిజబెత్,

**ప్రభాత సూర్య// మాడ్గులపల్లి (ఏప్రిల్ 03) ప్రతినిధి :** ప్రపంచ మానవాళికి మార్గ దర్శకం ఏసుక్రీస్తు జీవితం అని గేత్సమనే ప్రార్థన మందిరం మాడుగులపల్లి మండలం తోపుచర్ల పాస్టర్ వేముల జెకర్యా-ఎలిజబెత్ లు అన్నారు. గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండలం లోని వివిధ గ్రామా లలో క్రైస్తవ సోదరులు వివిధ సంఘాల ఆధ్వర్యంలోని చర్చిలలో భక్తిశ్రద్ధల నడుమ శిలువ యాత్రను ఘనంగా నిర్వహించా రు.మండలంలోని తోపుచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని గేత్సమనే ప్రార్థన మందిరంలో పాస్టర్ వేముల జెకర్యా-ఎలిజబెత్,దంపతుల ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగాప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు.యేసుక్రీస్తు భూలోకంలో పాపుల రక్షణ కోసం అనుభవించిన



శ్రమలు, ఆయన శిలువ మార్గం, మానవాళి విమోచన కోసం చేసిన మహాత్యాగాన్ని స్మరించుకున్నారు.ప్రేమ కరుణ క్షమ సహనం త్యాగం వంటి మహత్తర విలువలను ఏసుతనజీవితంద్వారాప్రపంచానికిబోధించారని శత్రువులనుసైతంప్రేమించాలనికష్టాలలో ఉన్నవారిని ఆదుకోవాలని అనే సందేశాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాల్సిన అవసరం ఉందని పాస్టర్ వేముల



జెకర్యా-ఎలిజబెత్, సూచించారు. గత 40 రోజులుగా భక్తులు ప్రత్యేక ప్రార్థనలు, ఉపవాస దీక్షలు నిర్వహించగా,ఈ దీక్షలు ఆదివారం ఈస్టర్ వేడుకలతో ముగియనున్నట్లు పాస్టర్ వేముల.జెకర్యా-ఎలిజబెత్, తెలిపారు. ఈకార్యక్రమంలో టీ.రాజు, బి.సైదులు,కే ఙ.శ్రీను, జి.సైదులు,కే.శంకర్,జి.రాములు,వి.నవీన్,ఎం.ఎదర్శన్,కే. పరమేష్,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్బెస్టాస్ కాలనీలో మానవత్వానికి నిలువెత్తు ఉదాహరణ

### ఓ వృద్ధ మహిళ కు సహాయం చేసిన సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజ్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 03 (ప్రభాత సూర్య) :** శేర్లింగంపల్లి నియోజక వర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ ఎల్లమ్మ పోచమ్మ ఆలయం పరిసరాల్లో గత 15 రోజులుగా ఓ వృద్ధ మహిళ తీవ్ర కష్టాల్లో జీవిస్తున్న సంఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. ఓం వృద్ధ మహిళ ఎలాంటి ఆహారం లేకుండా కేవలం నీళ్లు మాత్రమే తాగుతూ బతుకుతున్న పరిస్థితి అక్కడి ప్రజలను కలచివేసింది. ఈ విషయం తెలుసు కున్న సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజ్ వెంటనే స్పందించి ఈ మేరకు ఆమెతో మాట్లాడేందుకు ప్రయత్నించగా ఆమెకు కొంత మతి స్థిమితం సరిగా లేకపోవడంతో వివరాలు చెప్పలేక పోయింది. పరిస్థితి తీవ్రంగా ఉండటంతో ఆలస్యం చేయకుండా జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించి, ఆమె ఫోటోలు పంపించారు. పోలీసుల సహకారంతో ఆమెపై ఎలాంటి మిస్సింగ్ కంప్లైంట్ ఉందో పరిశీలించగా, కుటుంబ సభ్యుల వివరాలు లభించాయి. విచారణలో ఆమె శ్రీనివాస్ నగర్, ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో తన అక్క-బావ ఇంట్లో ఉండేదని తెలిసింది. తదుపరి జగద్గిరిగుట్ట మాజీ కార్పొరేటర్ జగన్ ను సంప్రదించి, వారి సహకారంతో వృద్ధ మహిళ ను సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆమె స్వగ్రామం జనగాం సమీపంలోని పాశరమట్ల గ్రామం కాగా, మున్నూరు కాపు కడారు కుటుంబానికి చెందినదిగా గుర్తించారు. ఈ ఘటనలో సామాజిక బాధ్యతను ప్రదర్శించిన పొన్నాల నాగరాజ్ ను స్థానికులు ప్రశంసిస్తున్నారు. సమయానికి స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడిన ఈ చర్య అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.







# ప్రజా ప్రభుత్వ పాలనలో పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 3:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నడింపెల్లి లక్ష్మయ్య మైనవారిగూడెం గ్రామంలో లబ్ధి దారులు గంగపూరి రేణుక - యాదయ్య ల నూతన ఇందిరమ్మ ఇల్లు పథకంలో గృహప్రవేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, డీసీసీ అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత రిబ్బన్ కట్ చేసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం సిఎం రేవంత్ రెడ్డి సామాజిక సమానత్వం కోసం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం ప్రారంభమై ఎడాది పూర్తయిన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడి ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి సన్నబియ్యం అన్నంతో సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారుల కుటుంబ సభ్యులు ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఎన్నోఏళ్ళ సొంత ఇంటి కల నెరవేరడమే కాక సన్నబియ్యం తో కడుపు నింపారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడు తూప్రతీ గ్రామంలో నిరుపేదల సొంత ఇంటి కలలు నెరవేరుస్తూ వారి కుటుంబాలలో ఆనందాలు చూస్తుంటే ప్రజా ప్రభుత్వంలో భాగస్వామిని అయినందుకు గర్వంగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూనే నిరుపేదల సంక్షేమం కోసంసన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లలాంటి అనేక వినూత్న పథకాలను అమలు చేస్తూ పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. ప్రజా ప్రభు త్వానికి పేద ప్రజల ఆశీ ర్వాదాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని అనునిత్యం మీకు అండగా ఉంటా మన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కె.బసవయ్య గౌడ్, సర్పంచు చిటికల సుజాత జానయ్య, సీనియర్ నాయకులు గుండు నరేందర్ గౌడ్, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్స్, కాం గ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## దొంతుల నరసయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

**ఆలేరు, ఏప్రిల్ 3 (ప్రభాత సూర్య):** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు బాహదురుపేటకు చెందిన దొంతుల నరసయ్య అకాల మరణం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. కుటుంబానికి ఆధారంగా నిలిచిన వ్యక్తి అకస్మాత్తుగా కన్నుమూయడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ విషాద వార్త తెలుసుకున్న బాహదురుపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వట్టపల్లి శ్రీనివాస్ వెంటనే మృతుడి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న దుఃఖాన్ని పంచుకుంటూ, ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతుడి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా కుటుంబానికి తక్షణ ఉపశమనం కలిగించే ఉద్దేశంతో రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, వస్పరి స్వామి, దొంతుల ఎల్లయ్య, దొంతుల ఎల్లేష్, జెట్ట బాల నరసయ్య, వస్పరి బాలయ్య, దొంతుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. వారు కూడా మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఈ కష్ట సమయంలో తాము అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 03(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం శేరిగూడెం గ్రామంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును గ్రామ సర్పంచ్ పాలెం వీరేశం గౌడ్, మాజీ సర్పంచ్ శైలజ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఈద శంకరయ్య చేతుల మీదుగా లబ్ధిదారులు గుంటోజు మౌనిక కు 19500 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి కడ్తాల కిషోర్, కడ్తాల నరసింహ, శంకరయ్య, మరుదొడ్డి శ్రీనివాస్, బద్దం వెంకట్ రెడ్డి, రాచకొండ రాములు, గుంటోజు బ్రహ్మాచారి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి...

ఆలేరు అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని వినతి



**ఆలేరు, ఏప్రిల్ 3 (ప్రభాత సూర్య):** తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ వాతావరణంలో స్నేహపూర్వక సమావేశం చోటుచేసుకుంది. అనంతరం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి ముఖ్యమంత్రిని కలసి ఆలేరు నియోజకవర్గానికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలని వినతిపత్రం సమర్పించారు. అభివృద్ధి కార్యక్రమాలకు తగిన నిధులు కేటాయించాలని, స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ భేటీతో ఆలేరు నియోజకవర్గ అభివృద్ధిపై ఆశలు మరింత పెరిగాయి. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశాన్ని స్వాగతిస్తూ, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పందుల సంపత్ జన్మదిన వేడుకలు



**మునుగోడు ఏప్రిల్ 3:(ప్రభాత సూర్య):** మునుగోడు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పందుల సంపత్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ నాయకులు స్నేహితులు అందరూ కలిసి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్వాయి జితేందర్ రెడ్డి పందుల భాస్కర్ జిట్టగోని యాదయ్య ఉడుత సైదులు పందుల శ్రీను ఎండి అన్వర్ యసరాణి దినేష్ పందుల లింగస్వామి పందుల రాజేష్ పందుల గంగాధర్ సునీల్ సులేమాన్ దుబ్బ రవి పందుల ఉదయ్ మాధగోని నరేందర్ బండారు శ్రీనివాస్ హరిబాబు అనిల్ తదిరులు పాల్గొన్నారు

## బేతెస్థ ఖాసీంపేటలో గుడ్ ఫ్రైడే హోలీ ఫ్రైడే ఆరాధన

బిషప్ దుర్గం హెప్సిబా ప్రభాకర్



**నల్గొండ ప్రభాత సూర్య :** సూర్యాపేట 4వ వార్డు ఖాసీంపేట బేతెస్థ మినిస్ట్రీస్ మెయిన్ చర్చి నందు గుడ్ ఫ్రైడే సందర్భంగా బిషప్ దుర్గం హెప్సిబా ప్రభాకర్ మాట్లాడుతూ క్రీస్తును శిలువ వెయ్యటం, కల్వరి కొండ వద్ద అతని మరణం యొక్క జ్ఞాపకాలను గుర్తుచేసుకొనే క్రైస్తవమత విశ్వాసులకి,ప్రపంచ మానవాళికి గొప్ప రక్షణ దినం అనీ,ఈ పవిత్ర వారం సమయంలో పవిత్రమైన మూడు రోజులలో భాగంగా ఈస్టర్ ఆదివారానికి ముందు వచ్చే శుక్రవారం రోజున యేసు క్రీస్తూ మానవాళి పాపములు క్షమించబడుటకొరకు తన్ను తాను శిలువ మరణం కొరకు తన ప్రాణంను అర్పించుకొన్నాడనీ తరచుగా పాసోవర్ పై యూదుల అభిప్రాయంతో సరిగ్గా సరిపోలుతుందనీ దీనిని హోలీ ఫ్రైడే, బ్లాక్ ఫ్రైడే లేదా గ్రేట్ ఫ్రైడే అని కూడా పిలువబడుతుందనీ క్రీస్తు సువార్తల ఆధారంగా క్రీస్తును శిలువ వెయ్యటం శుక్రవారమే జరిగిందనీ రెండు వేర్వేరు సమూహాలచే గుడ్ ఫ్రైడే యొక్క సంవత్సరం సా.శ. 33 గా అంచనా వెయ్యబడిందనీ వాస్తవానికి బైబిలికల్, జూలియన్ క్యాలెండర్ల మధ్య ఉన్న వ్యత్యాసాలు చంద్రవంక ద్వారా ఐజాక్ న్యూటన్ అనే ఖగోలా శాస్త్ర వేత్తచే సా.శ. 34 గా చెప్పబడింది శిలువ వేసినప్పుడు చంద్రుని కాంతి తగ్గిపోయి చీకటి అవ్వటం, అదే తేదీన అనగా శుక్రవారం ఏప్రిల్ 3, సా.శ. 33 న గ్రహణం ఏర్పడటం 2:20 చట్టాలలో మూన్ ఆఫ్ బ్లడ్ పై అపోస్తలీక్ పీటర్ యొక్క సూచనతో సంబంధం కలిగి ఉంటుందనీ ఈ ఆధారంగా చెప్పబడిన ఒక పూర్తి వైవిధ్యమైన ఖగోళపరమైన విధానం సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఆయన సిలువపై ప్రాణాలు అర్పించారని, సైన్ట్ ఫిక్ గా మరియు బిబిలికల్ గా ఋజువు చేయబడిందని అన్నారు. ఈ కార్యక్రమం లో తీతు, బాబు,ఉపేందర్, బాబు, యేసుపాదం, వెంకన్న,జానయ్య తదితరులు పాల్గొన్నారు

## కొత్తపల్లిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం – సర్పంచ్ రేణుక రాజు



**నల్గొండ ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా గురువారం నల్గొండ మండలం కొత్తపల్లి గ్రామం లో, స్థానిక సర్పంచ్ జిల్లపల్లి రేణుక రాజు ఆధ్వర్యంలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సెక్రెటరీ ప్రియాంక స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిపై సమావేశంలో వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని, గ్రామాలలో మౌలిక వసతులతో పాటు గ్రామ అభివృద్ధికి కావలసిన అనేక కార్యక్రమాలను సర్పంచుల ఆధ్వర్యంలో అభివృద్ధి విషయం లో అడుగులు వేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు సన్న బియ్యం ఉచిత కరెంట్ ఫ్రీ బస్సు రైతు భరోసా రైతు రుణమాఫీ వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందని అన్నారు. ప్రజా పాలనలో ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చిన ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రేణుక రాజు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ సమస్యలపై వినతి పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు దశలవారీగా అన్ని కుటుంబాలకు ఇవ్వాలని కోరారు. పారిశుద్ధం మంచినీటి సరఫరా, ఉచిత కరెంటు రాణి ప్రజలు గ్రామంలో ఉన్నారని వారికి తక్షణమే ప్రభుత్వ సహాయం అందే విధంగా చేస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ కలిసికట్టుగా ఉండి సహకరించాలని కోరారు. ప్రజా పాలన కార్యక్రమానికి పాల్గొన్న ఉప సర్పంచ్ పబ్బిల్ల మహేష్, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్సిపి -ఎన్వైసి పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా పుట్టబంతి హరిబాబు



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** నేషనల్లిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సిపి) - నేషనల్లిస్టు యూత్ కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా పుట్టబంతి హరిబాబు నియమితులైనారు. నిన్న ఖమ్మం జయనగర్ కాలనీ లో జరిగిన రాష్ట్ర పార్టీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామెల్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పుట్టబంతి హరిబాబు మాట్లాడుతూ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సిపి )ని ఖమ్మం జిల్లా లో బలోపేత చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామెలు కి కృతజ్ఞతలు తెలిపారు.

## కైలాసపురం క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కావేరి సీడ్స్ ప్రొడక్షన్ అధికారి





**ఆలేరు, ఏప్రిల్ 3 (ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ కైలాసపురం శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని కావేరి సీడ్స్ ప్రొడక్షన్ ఆఫీసర్ మోతే మనోహర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా తన తల్లిదండ్రుల పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చనలు చేశారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు, ఐవీఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి వారిని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు ఎలేందర్ సునీత, లింగస్వామి పుష్పలత, వల్లాల ఎలేందర్, అనితతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయంలో భక్తి పరవశం నెలకొని, ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి.



## ఎన్సిపి -ఎన్వై సి పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా పుట్టబంతి హరిబాబు

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సిపి) - నేషనలిస్టు యూత్ కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా పుట్టబంతి హరిబాబు నియమితులైనారు. నిన్న ఖమ్మం జయనగర్ కాలనీ లో జరిగిన రాష్ట్ర పార్టీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామెల్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పుట్టబంతి హరిబాబు మాట్లాడుతూ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సిపి )ని ఖమ్మం జిల్లా లో బలోపేత చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామెలు కి కృతజ్ఞతలు తెలిపారు.

## కల్తీ మామిడి పండ్లతో జాగ్రత్త

### కార్బైడ్ మామిడి పల్లను గుర్తించండి: సజ్జన్నార్

హైదరాబాద్ : మామిడిపండ్ల సీజన్ ప్రారంభం అయ్యింది. నగరంలో నోరూరించే పళ్లు కనిపిస్తున్నారు. ఇదే అదనుగా కొందరు వ్యక్తులు కల్తీ మామిడి విక్రయాలకు పాల్పడటం ఆందోళనకు గురిచేసే విషయం. మామిడి పండ్లను కాల్షియం కార్బైడ్ రసాయనాలతో కృత్రిమంగా పండించి విక్రయిస్తున్న వ్యాపారుల పట్ల జాగ్రత్త అవసరం. ఈ కల్తీ పండ్ల వల్ల ఆరోగ్య సమస్యలు రావడమే కాకుండా క్యాన్సర్ ముప్పు పొంచి ఉంటుందంటున్నారు నిపుణులు. ఈ విషయమై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ.సజ్జానార్ ఎక్స్ వేదికగా స్పందించారు. వేసవి కాలం రాకతో మామిడి మార్కెట్‌లో సందడి చేస్తోందని సజ్జనార్ అన్నారు. అయితే.. నోరూరించే ఈ ఫలాల మాటున ప్రాణాంతకమైన విషకోరలు దాగున్నాయన్న నిజాన్ని ప్రజల మరవకూడదని హెచ్చరిస్తూ.. 'కల్తీ మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త!' అని ఎక్స్ వేదికగా వివరించారు. మార్కెట్లలో ఎక్కడైనా కల్తీ మామిడి పండ్లను విక్రయించినా, ఆ సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100కి గానీ, హెచ్-ఫాస్ట్ ఫోన్ నంబర్ 8712661212కు కాల్ చేయాలని సజ్జనార్ సూచించారు.

## దొడ్డి కొమురయ్యకు కెసిఆర్ నివాళి

హైదరాబాద్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా వారికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఘన నివాళి అర్పించారు. ప్రజా వ్యతిరేక పాలన మీద తెలంగాణ ప్రజల తిరుగుబాటుకు సంకేతంగా నిలిచిన కొమరయ్య గారి అమరత్వం, నాటి రాచరిక పాలకుల నుంచి నేటి ప్రజా వ్యతిరేక పాలకుల మీద సాగుతున్న ప్రజా పోరాటలకు స్ఫూర్తిగా నిలిచిందని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించి, అనంతరం పదేండ్లపాటు బాలారిష్టాలను అధిగమించి, స్వయం పాలనను దేశానికే ఆదర్శంగా నిలబెట్టుకోవడంలో అమరుల త్యాగాల స్ఫూర్తి ఇమిడి ఉన్నదని కేసీఆర్ అన్నారు. తమ ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం, రాజకీయ హక్కుల కోసం తెలంగాణ సబ్బండ కులాల పోరాటాన్ని పాలక ప్రభుత్వాలు గుర్తించి, రాజ్యాంగ పరమైన హక్కులను అందించగలిగిన నాడే, దొడ్డి కొమరయ్య వంటి ఎందరో తెలంగాణ అమరులు, త్యాగధనులకు నిజమైన ఘన నివాళి అర్పించినట్లవుతుందని కేసీఆర్ స్పష్టం చేశారు.

## బిజెపితో చేతులు కలిపిన రాఘవ్ చద్దా

### పంజాబ్ సిఎం భగవంత్ మాన్ విమర్శలు

చండీఘడ్ : రాజ్యసభ ఎంపీ, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేత రాఘవ్ చద్దాపై ఆ పార్టీ విమర్శల బాణం ఎక్కుపెట్టింది. చద్దాకు వ్యతిరేకంగా ఆప్ నేతలు వరుసగా స్పందిస్తున్నారు. ఆయన బీజేపీతో చేతులు కలిపారని ఆరోపిస్తున్నారు. రాజ్యసభలో ఆప్ డిప్యూటీ లీడర్‌గా ఉన్న రాఘవ్ చద్దాను ఆ బాధ్యతల నుంచి ఆప్ తొలగించింది. ఈ నేపథ్యంలో రాఘవ్ చద్దాకు, ఆమ్ ఆద్మీ పార్టీకి మధ్య మాటలయుద్ధం ప్రారంభమైంది. ఒకరిపై ఒకరు పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు. తనను పదవి నుంచి తొలగించగలరేమో కానీ, ఓడించలేరని రాఘవ్ చద్దా అన్నారు. అయితే, ఆయనపై ఆప్ ఎదురుదాడికి దిగింది. పంజాబ్ సీఎం భగవంత్ మన్ కూడా చద్దాపై విమర్శలు గుప్పించారు. బీజేపీతో రాఘవ్ చద్దా చేతులు కలిపారని, ఇది ఆమ్ ఆద్మీ పార్టీలో ఆందోళన కలిగించిందని భగవంత్ మన్ అన్నారు. రాజ్యసభలో లేవనెత్తాల్సిన అంశాలపై ఆప్ సూచించే విషయాల్ని చద్దా పాటించలేదన్నారు. రాజ్యసభలో ప్రజల సమస్యలపై ప్రశ్నించమంటే, చద్దా మాత్రం సమోసాలపై ప్రశ్నించారని ఎద్దేవా చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో తప్పకుండా ఏ పార్టీ అయినా చర్య తీసుకుంటుందన్నారు. మరో సీనియర్ ఆప్ లీడర్ సౌరభ్ భరద్వాజ్ కూడా రాఘవ్ చద్దాపై మండిపడ్డారు. చద్దాకు వీలైతే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్పందించాలని కోరారు. పంజాబ్, దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై చద్దా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రాఘవ్ కొన్నేళ్లుగా భయపడుతున్నారని, మోదీకి వ్యతిరేకంగా మాట్లాడలేకపోతున్నారని విమర్శించారు. సభలో మాట్లాడేందుకు దొరికే కొద్దిపాటి సమయంలో దేశం గురించి మాట్లాడాలని సూచించారు. చద్దా తీరుతో ఆప్ కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారని వ్యాఖ్యానించారు.

## ఇచ్చిన హామీల నిలబెట్టుకుంటున్న మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్....





**ఆలేరు ఏప్రిల్ 3 ప్రభాత సూర్య...:** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో మేజర్ మున్సిపాలిటీ అయిన మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నారు. ఎలక్షన్ల ముందు ఏదో వార్డులో గెలిచిన వెంటనే రేషన్ షాపును ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులో గెలిచిన వెంటనే ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో రేషన్ డీలర్ షాపును ప్రారంభి ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ఆ వార్డు ప్రజలతో భేష్ అనిపించుకున్నారు. అలాగే పట్టణంలో మెయిన్ రోడ్డుపై గత కొన్ని నెలలుగా వీధిలైట్లు వెలగక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆలోచనతో ఎమ్మెల్యే సహకారంతో గెలిచిన వెంటనే ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పాడైపోయిన వీధిలైట్లు తొలగించి కొత్త లైట్లు అమర్చడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. చైర్మన్ పనితీరును, ప్రజా పాలనను మెచ్చుకుంటూ ప్రజలు శభాష్ చైర్మన్ అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అతి త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి దిశలోకి తీసుకెళ్తానని తెలిపారు.

## సాండ్ మాఫియా చేతుల్లోకి ఇసుక ఆదాయం

**నిజాలు బయటపెట్టి లెక్కలు చెప్పాలి**

**బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్**

హైదరాబాద్,ఏప్రిల్3 :తెలంగాణ రాష్ట్రంలో ఇసుక తవ్వకాల ఆదాయంపై కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేస్తున్న గణాంకాలు పూర్తిగా తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో ఇసుక తవ్వకాల ద్వారా వచ్చిన ఆదాయం కేవలం 39 కోట్లే అని తెలిపారు. కానీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలతో ఇసుక ఆదాయం గణనీయంగా పెరిగిందని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రూ.886 కోట్లకు చేరిందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక ధర టన్నుకు రూ.645 మాత్రమే ఉండేదని.. ప్రజలకు అందుబాటులో ఉండేదని క్రిశాంక్ తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో సాండ్ బజార్ పేరుతో ఇసుక ధరను రూ.1600కు పెంచి, అదనంగా రవాణా భారం కూడా ప్రజలపై మోపుతోందన్నారు. సర్వీస్ ఛార్జీలు టన్నుకు కాంగ్రెస్ ప్రభుత్వం ?3 నుంచి ?100కు పెంచబడినప్పటికీ, ఆదాయం మాత్రం పెరగకపోవడం అనుమానాస్పదమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు మాత్రమే ఇసుక తవ్వకాలు జరగ్గా, ఇప్పుడు పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించి ఉదయం 6 నుంచి రాత్రి 9 వరకు తవ్వకాలు, 24 గంటల రవాణా అనుమతించినప్పటికీ ఆదాయం రెట్టింపు కాలేదని మన్నె క్రిశాంక్ తెలిపారు. ఈ పరిస్థితి చూస్తే ఇసుక ఆదాయం సాండ్ మాఫియా చేతుల్లోకి వెళ్లిపోతుందనే అనుమానాలు బలపడుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా, ప్రస్తుత ముఖ్యమంత్రి కార్యాలయ సీపీఆర్వోగా ఉన్న గుర్రం మల్సూర్ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీఎస్ఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు. కాబట్టి, ఆయనకు వాస్తవ గణాంకాలు బాగా తెలుసని క్రిశాంక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ విజయాలను వక్రీకరించి, తప్పుడు గణాంకాలతో ప్రజలను మోసం చేస్తోంది అనే విషయంపై సీపీఆర్వో మల్సూర్ వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇసుక తవ్వకాల ఆదాయంపై పారదర్శకత కోసం పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడించాలన్నారు. తెలంగాణ ప్రజలపై భారం మోపుతూ, వాస్తవాలను దాచిపెట్టి ప్రభుత్వాన్ని నడపడం సరికాదని హితవుపలికారు. నిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

## గ్రూప్-1 నియామకాలపై సుప్రీం తీర్పు

### ఎక్స్ వేదికగా స్వాగతించిన సిఎం రేవంత్



హైదరాబాద్,ఏప్రిల్3 : తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. తెలంగాణ గ్రూప్ -1 ఉద్యోగ నియామకాల విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఇది ఉద్యోగ నియామకాల పట్ల తమ ప్రభుత్వ పారదర్శకతకు, చిత్తశుద్ధికి గుర్తింపుగా భావిస్తున్నామన్నారు. కొలువుల కోసం సంవత్సరాల తరబడి కళ్లు కాయలు కాచేలా ఎదురు చూసి, కన్నవారి కష్టంపై ఆధారపడలేక, కొలువు వస్తుందో రాదో అన్న దిగులుతో పదేళ్లు కాలం వెళ్లదీసిన గ్రూప్ -1 ఆశావహులకు ఇది పెద్ద ఊరటగా చెప్పుకొచ్చారు. ప్రజా ప్రభుత్వం వచ్చీ రావడంతోనే నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలో నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ నియామకాలను అడ్డుకోవాలనుకున్న దుష్ట శక్తుల కుట్రలను కుతంత్రాలను ఛేదించి, రాష్ట్ర పునర్ నిర్మాణంలో తొలి గ్రూప్ -1 అధికారులుగా యువతను భాగస్వాములను చేశామని వెల్లడించారు. వారికి మరోసారి సీఎం అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం ఆలోచనలు, సంకల్పానికి అనుగుణంగా టీజీపీఎస్సీ వ్యవస్థను ప్రక్షాళన చేసి, నిరుద్యోగ యువతకు వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని పునరుద్ధరించి, అత్యంత పారదర్శకంగా ఈ నియామకాలను పూర్తి చేసిన టీజీపీఎస్సీ ఛైర్మన్, ఉద్యోగులు, సిబ్బందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ట్వీట్ చేశారు.

## అమరావతిపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

### జగన్ మానసిక పరిస్థితిపై ఆందోళన

### ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శలు



విశాఖపట్నం: అమరావతిపై జగన్ మాట్లాడిన మాటలు చూస్తే ఆయన మానసిక పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. అమరావతిపై జగన్‌లా ఇన్ని ప్రకటనలు చేసిన వ్యక్తి ప్రపంచంలో మరెవరూ ఉండరంటూ ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేశారు. మతిస్థిమితలం లేని వ్యక్తిలా ఆయన మాటలు ఉన్నాయని అన్నారు. పరస్పర విరుద్ధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పార్లమెంట్‌లో అమరావతి రాజధాని బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు . ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వివిధ సందర్భాల్లో రాజధాని గురించి మాట్లాడిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే విడుదల చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా అమరావతిని అంగీకరించారని.. గెలిచిన తర్వాత మూడు రాజధానులు అన్నారని గంటా శ్రీనివాస్ తెలిపారు. అమరావతి తీర్మానంపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశానికి కూడా హాజరు కాలేదన్నారు. పార్లమెంట్‌లో అమరావతికి వ్యతిరేకంగా ఉన్న ఏకైక పార్టీ వైసీపీ అని తెలిపారు. మొన్నటి వరకు ఉత్తరాంధ్ర అన్న జగన్.. ఇప్పుడు మావిగన్ అని అంటున్నారని అన్నారు. మాజీ సీఎంకు ఏ అంశంపైనా ఒక స్థిరమైన అభిప్రాయం లేదని ఎమ్మెల్యే విమర్శించారు. వైసీపీకి 151 సీట్ల నుంచి 11 సీట్లకు ప్రజలు తీర్పు ఇచ్చినా జగన్ మారడం లేదన్నారు ఎమ్మెల్యే. ఏప్రిల్ 15వ తేదీ లోపు గూగుల్ శంకుస్థాపన చేయొచ్చని వెల్లడించారు. అమరావతి కలల రాజధానిని సాధించుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం అమరావతి ప్రజలను ఎన్ని ఇబ్బందులు పెట్టిందో అంతా చూశారన్నారు. రాష్ట్రపతి ఆమోదంతో జగన్ రాజధాని అమరావతిని ఇంచు కూడా కదపలేరని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

## పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు

### మాజీమంత్రి పేర్ని నానిపై పోలీస్ కేసు

మచిలీపట్నం: మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నానిపై చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. గురువారం మచిలీపట్నం కొబ్బరి తోటలో అక్రమ నిర్మాణాల కూల్చివేత ఘటన నేపథ్యంలో పోలీసులపై మాజీ మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేశారు. చిలకలపూడి సీఐ పరమేశ్వరరావును బాడీ షేమింగ్ చేస్తూ అవమానించారు. అంతేకాకుండా పోలీసులను బెదిరించారు. పోలీసుల పట్ల మాజీ మంత్రి వ్యవహరించిన తీరుపై కృష్ణా జిల్లా పోలీస్ అధికారుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో పేర్ని నానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిన్న మచిలీపట్నం కొబ్బరితోటలో అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు కూల్చివేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై స్పందించిన పేర్ని నాని పోలీసులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎవ్వరినీ వదలమని, తమ ప్రభుత్వం వచ్చాక అంతు చూస్తామంటూ పోలీసులను ఉద్దేశించి పేర్ని నాని వ్యాఖ్యలు చేశారు.

## మంచిర్యాలలో ఫేక్ నోట్ల కలకలం

### దొంగనోట్లు చలామణి చేస్తున్న ముఠా అరెస్ట్

మంచిర్యాల: జిల్లాలో దొంగ నోట్ల వ్యవహారం కలకలం రేపింది. ఫేక్ కరెన్సీని నిర్మూలించాలని ఎన్ని చర్యలు తీసుకుంటున్నా వాటి చలామణి మాత్రం ఆగడం లేదు. కొత్తకొత్త ప్లాన్లు వేస్తూ పోలీసులనే బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నారు కేటుగాళ్లు. తాజాగా దొంగనోట్లు చెలామణి చేస్తూ అడ్డంగా బుక్కయ్యారు ఓ ముఠా సభ్యులు. వారి గుట్టురట్టు చేసి కటకటాల వెనక్కి పంపారు పోలీసులు. నిందితుల నుంచి లక్షల రూపాయల ఫేక్ నోట్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. మంచిర్యాల జిల్లాలో ఫేక్ నోట్లు చెలామణి చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఫిబ్రవరి 25న ఓ పెట్రోల్ బంకులో మూడు రూ.500 నోట్లు ఇచ్చారు ముఠా సభ్యులు. నోట్లపై ఒకే సీరియల్ నంబర్ ఉండడంతో అనుమానం వచ్చి పోలీసులకు బంక్ సిబ్బంది ఫిర్యాదు చేశారు. తీగ పట్టుకుని లాగగా డొంక మొత్తం కదిలింది. ప్రధాన సూత్రధారి కానుగంటి క్రాంతి సహా 13 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.5,98,500లు స్వాధీనం చేసుకున్నారు. 12 సెల్ ఫోన్లు, మూడు వాహనాలు సీజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడలో తెలిసిన పరిచయాల ద్వారా ఫేక్ నోట్లను కేటుగాళ్లు చలామణి చేస్తు?న్నట్లు పోలీసులు గుర్తించారు.



# హైదరాబాద్ కు రెండు విమాన సర్వీసులు

ఏపీ నుంచి కొత్తగా పలు విమాన సర్వీసులు ప్రారంభంకానున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌కు కనెక్టవిటీని పెంచేలా ఈ సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. రాజమహేంద్రవరం నుంచి మూడు కొత్త సర్వీసులు ప్లాన్ చేయగా.. తాజాగా విజయవాడ నుంచి హైదరాబాద్‌కు కొత్తగా మరో రెండు విమాన సర్వీసులు ప్రారంభించనున్నారు. ఈ నెల 10 నుంచి ఒక విమాన సర్వీసు, 17 నుంచి మరో సర్వీస్ అందుబాటులోకి రానుంది విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి హైదరాబాద్‌కు రెండు కొత్త విమాన సర్వీసులు నడపనున్నట్లు విమానాశ్రయ డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. ఈ నెల 10 నుంచి ఫ్లై-91 ఎయిర్‌లైన్స్ సంస్థ ఈ రెండు సర్వీసులు ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ కొత్త విమాన సర్వీస్ హైదరాబాద్‌లో ఉదయం 6.05 గంటలకు బయల్దేరి ఉదయం 7.10 నిమిషాలకు విజయవాడ చేరుకుంటుంది అన్నారు. ఈ విమానం తిరుగు ప్రయాణంలో విజయవాడ నుంచి ఉదయం 07:30గంటలకు బయలుదేరి ఉదయం 08:40గంటలకు హైదరాబాద్‌కు వెళుతుందన్నారు.,ఈనెల 17 నుంచి ఫ్లై-91 ఎయిర్‌లైన్స్ సంస్థకు చెందిన మరో సర్వీసు హైదరాబాద్-విజయవాడ మధ్య అందబాటులోకి వస్తుందని లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. ఈ విమానం 10:10 గంటలకు విజయవాడ నుంచి బయల్దేరి.. ఉదయం 11:30 గంటలకు హైదరాబాద్‌కు చేరుకుంటుందని ప్రకటించారు. ఈ రెండు సర్వీసుల్లో విమాన ఛార్జీలు రూ.4వేల నుంచి రూ.8 వేల మధ్య ఉంటాయని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఈ విషయాన్ని గమనించి, ఈ రెండు విమాన సర్వీసుల్ని ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే రాష్ట్ర ప్రజలకు ప్రజలకు విమానయానాన్ని మరింత చేరువ చేయడంతో పాటు.. ప్రధాన నగరాల మధ్య విమానయాన అనుసంధానానికి ఉడాన్ పథకం ఎంతో దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలోని కడప, కర్నూలు విమానాశ్రయాలను ఉడాన్ ఫథకం కింద అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారువిజయవాడ మాత్రమే కాదు రాజమహేంద్రవరం నుంచి కూడా కొత్తగా మూడు విమాన సర్వీసులు ప్రారంభంకానున్నాయి. ఈ సర్వీసులు కూడా రాజమహేంద్రవరం నుంచి హైదరాబాద్‌కు నడపనున్నారని ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విజయవాడ నుంచి విమాన సర్వీసుల సంఖ్య పెరిగింది. హైదరాబాద్‌తో పాటూ మరికొన్ని నగరాలకు విమానాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇటీవల విజయవాడ నుంచి హైదరాబాద్‌కు బోయింగ్ విమాన సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. విజయవాడ రాజధాని అమరావతి ప్రాంతానికి సమీపంలో ఉండటంతో ప్రయాణికుల సంఖ్య కూడా క్రమంగా పెరుగుతోంది.. దీంతో రద్దీ కనిపిస్తోంది.

## రాఘవచద్దాను తొలగిస్తూ
# ఆప్ నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

తానేం తప్పు చేశానంటూ పార్టీని బహిరంగంగా ప్రశ్నించారు. ఇలాంటి ప్రయత్నాలతో తన గళాన్ని అణచివేయగలరేమో గానీ.. తనను ఓడించలేరంటూ ఓ వీడియో సందేశం విడుదల చేశారు. పార్లమెంట్‌లో నాకు ఎప్పుడు మాట్లాడే అవకాశం లభించినా.. ప్రజా సమస్యలనే లేవనెత్తుతా. బహుశా నేను ప్రస్తావించే అంశాలను సభలో సాధారణంగా చర్చించరేమో. కానీ, ప్రజా సమస్యలను ఎత్తిచూపడం ఏమైనా నేరమా అని నిలదీశారు. నేనేమైనా తప్పు చేశానా? పార్లమెంట్‌లో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని మా పార్టీ స్వయంగా రాజ్యసభ సెక్రటరీకి చెప్పింది. అందుకే ఈ రోజు నేను ఈ ప్రశ్నలు అడగాల్సి వచ్చింది. ఎయిర్‌పోర్టుల్లో ఆహార ధరలు, గిగ్ వర్కర్ల సమస్యలు, టోల్ ప్లాజా దోపిడీ, టెలికాం కంపెనీల రీఛార్జ్ విధానాల సమస్యలను లేవనెత్తితే.. అది ఆమ్‌ఆద్మీ పార్టీకే ప్రయోజనం కదా అని అన్నారు. మొన్నటికి మొన్న వివిధ రకాల పన్నులుపై నిలదీశారు. దీనివల్ల పార్టీకి ఏం నష్టం జరుగుతోంది? ఎందుకు నన్ను మాట్లాడకుండా అడ్డుకుంటున్నారు? ఇలాంటి చర్యలతో నా గళాన్ని మీరు అణచివేయగలరు. కాని, ఇది నా ఓటమి కాదు. ప్రజలు నా పక్షాన ఉన్నారు. వారికోసం ఎంత దూరమైనా వెళ్తా. నేను నది లాంటి వాడిని. సమయం వచ్చినప్పుడు వరదలా విరుచుకుపడతా అని రాఘవ్ చడ్డా తన వీడియోలో పేర్కొన్నారు. రాజ్యసభలో ఆమ్‌ఆద్మీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా రాఘవ్ చడ్డాను తొలగించిన ఆప్.. ఆ హోదాలో మరో ఎంపీ అశోక్ మిత్తల్‌ను నియమించింది. ఆప్ నిర్వహిస్తున్న కార్యకలాపాలకు చడ్డా దూరంగా ఉంటుండటం, పార్టీ కార్యక్రమాలపై స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. రాఘవ్ చడ్డా భాజపాలో చేరనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తోన్న వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం తీవ్ర చర్చనీయాంశ మైంది.ఎంపి రాఘవ చద్దాని ఉపనాయకుడి పదవి నుంచి తొలగించాలని గురువారం రాజ్యసభ సచివాలయానికి ఆ పార్టీ లేఖ రాసింది. సభలో రాఘవ చద్దాని మాట్లాడనివ్వకూడదని కూడా ఆ లేఖలో ఆప్ పేర్కొంది. దీనిపై ఆప్ ఎంపి రాఘవ్‌చద్దా శుక్రవారం స్పందించారు. పార్లమెంటులో ప్రజా సమస్యలను లేవనెత్తడం నేరమా? నేను ఏదైనా తప్పు చేశానా? అని ఆప్‌ని ప్రశ్నించారు. ఈ మేరకు ఓ వీడియోను ఆయన శుక్రవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. నాకు ప్రజల మద్దతు ఉంది. నా మౌనాన్ని నా ఓటమిగా పొరపాటు పడకండి అని రాఘవ్ చద్దా వీడియోలో తెలిపారు.

# ట్రంప్‌కు జ్ఞానోదయం అయ్యేనా?

**పిల్లికి చెలగాటం..ఎలుకకు ప్రాణ సంకటం అన్న చందంగా ఇప్పుడు అమెరికా, ఇరాన్‌ల యుద్ధం తయారయ్యింది. ప్రపంచం అతలాకుతలం అవుతున్నా..ఇరాన్ కోలుకోలేకుండా చేయడమే లక్ష్యంగా ట్రంప్ మూర్ఖంగా ముందుకు సాగుతున్నారు. ట్రంపం ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదు. ఇంటాబయటా నిరసనలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నా పట్టించుకోవడం లేదు.**

ఇకముందు ప్రపంచంలో ఇంధన కొరత తీవ్ర రూపం దాల్చడం ఖాయంగా కనిపిస్తుంది. ఇంధన కొరత అన్ని దేశాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. దీనిగురించి ట్రంప్‌కు పెద్దగా బెంగ లేదు. ప్రజలు ఏమయితే ఏమిటన్న ధోరణిలో ఆయన యుద్ధాన్ని ప్రేరేపించారు. ప్రపంచంలో ఏ దేశంలో ఏమి జరిగినా అది మన ఇంట్లో పొయ్యిలో పిల్లి లేవాలా వద్దా అన్నంత ప్రభావం చూపుతోంది. ఇప్పటికే మనదేశంలో హోటల్ పరిశ్రమ కుదేలయ్యింది. ఇలాగే యుద్ధం కొనసాగితే దాని ప్రభావం ఎన్నాళ్లు ఉంటుందో చెప్పలేం.ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టి ఇరాన్÷-ను దెబ్బతీసినందుకు గాను ఇరాన్ కూడా గట్టిగానే ఎదురిస్తోంది. అంతు చూస్తామని అమెరికాను హెచ్చరి స్తోంది. తమకు నాలుగు వేల కిలోమీటర్ల దూరంలోని డిగో గార్షియా మీద ఇరాన్ చేసిన దాడిని తక్కువగా అంచనా వేయటం తగదని అమెరికా పూర్వ అధ్యక్షుడు బిల్ క్లింటన్ ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్‌కు హితవు పలుకుతున్నాడంటే ఇక పైనైనా ఆచితూచి నిర్ణయం తీసుకోవాల్సిన ఆవశ్యకతను చెప్పడమే! అత్యంత అధునాతన ఎఫ్ 35 యుద్ధ విమానంపై ఇరాన్ దాడి చేసిందన్న వార్త ప్రపంచ దేశాలను ఉలికిపాటుకు గురిచేసింది. యుద్ధ తంత్ర నిపుణులు ఇరాన్ బలిమి లెక్కింపులో అమెరికా వ్యూహాన్ని తప్పుపట్టారు. తాజా వ్యూహంలో హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు సడలించేందుకు ట్రంపు నానా యాతన పడుతున్నారు. అది సాధ్యం కావడం లేదు. ఇరాన్ తో సత్సంబంధాలు నెరపుతున్న భారత్ వంటి దేశాల నౌకలకే సేఫ్ ప్యాసేజ్ లభించింది. అయినా ప్రపంచవ్యాప్తంగా ఉన్న చమురు సంక్షోభంలో భారత్ కూడా చిక్కుకోక తప్పడంలేదు. కొన్ని నౌకలు భారతీయ పోర్టులకు చేరినా దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల కొరత బ్లాక్ మార్కెట్, రవాణా వాహనాలు చార్జీలు పెంపు వంటి అంశాల నుంచి ఎప్పటికి సాధారణ స్థాయికి చేరుకుంటుందో చెప్పలేం. హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు నుంచి తప్పించడానికి వెళ్తున్న యుద్ధ విమానాలకు శ్రీలంక అనుమతి నీయకపోవడంతో అమెరికా ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. హర్మూజ్ పై సైనిక చర్యకు ముందుకు రాని నాటో కూటమి దేశాలతో, తమ భద్రతను తామే ఏర్పాటు చేసుకోవాలని ట్రంప్ చేతులెత్తేశారు. ఆయన నిర్ణయాలకు మిత్ర




దేశాల వత్తాసు లభించడం లేదు. ఇరాన్ వార్ కారణంగా ఖతార్ ఎల్‌ఎన్జి ఎగుమతులకు 5 ఏళ్ల పాటు దారి దొరికే పరిస్థితి లేదని తేలిపోయింది. ఇరాన్, అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం మానవ రహిత కార్యాచరణగా సాగుతోంది. కేవలం ఆయా దేశాల మౌలిక వనరుల విచ్ఛిత్తి పైనే దాడిగా చెప్పుకోవాలి. నెల రోజులుగా జరుగుతున్న యుద్ధాన్ని విశ్లేషిస్తున్న వారెవరైనా ఈ యుద్ధం ఆగేందుకు దారి లేదని, ఆపేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని వారి వైఖరులే స్పష్టపరుస్తున్నాయి. తాజాగా ఇరాన్ అమెరికా ఉద్రిక్తతలు హిందూ మహా సముద్రానికి విస్తరించాయి. అమెరికా వ్యూహాత్మక సైనిక స్థావరం డిగో గారియాను ఇరాన్ లక్ష్యం చేసుకోవడంతో అమెరికాలో కలవరం బయలుదేరింది. ఇరాన్ వద్ద ఇలాంటి శక్తివం తమైన బాంబులున్నట్లు అంచనా వేయడంలో అమెరికా దాదాపు విఫలమైనట్లే. ఇప్పుడు అమెరికా ఆత్మరక్షణలో పడిపోయింది. అయినా ట్రంప్ తన అహంకారాన్ని వీడడం లేదు. యురేనియం శుద్ధి చేసే సామర్థ్యం ఇరాన్‌కు లేదని, అలాగే బాలిస్టిక్ క్షిపణులు తయారు చేసే సామర్థ్యం కూడా లేకుండా చేసి తాము విజయం సాధించినట్లేనని ఈ మధ్యనే ఇజ్రాయిల్ ప్రధ్రాని బెంజిమెన్ నెతన్యాహు ఒక సందర్భంలో సంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్‌ను అణ్వస్త్ర తయారీ వరకు వెళ్లకుండా చేయడమే తమ అంతిమ లక్ష్య మని అమెరికా ఇజ్రాయిల్ ప్రకటించుకున్నాయి. అదే నిజమైతే ఇప్పుడు వాళ్ళు ఆ దిశగా విజయం సాధించినట్లే. ఇజ్రాయిల్ లక్ష్యం అదే అయినప్పుడు మరికొంత కాలం యుద్ధాన్ని సాగతీయడం ఉభయులకూ, ఈ ప్రపంచానికీ మంచిది కాదు. టెహ్రాన్‌పై అమెరికా- ఇజ్రాయిల్ సంయుక్తంగా చేపట్టిన యుద్ధం 34వ రోజుకు చేరుకుంది. ఇరుదేశాల పరస్పర దాడుల వల్ల పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇస్లామిక్ రిపబ్లిక్‌పై అమెరికా జరిపే ఏ భూతల దాడినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాగేర్ గాలిబాఫ్ ప్రకటించారు. ఇందుకోసం 7 మిలియన్ల ఇరానీయులు సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అమెరికాతో సంప్రదింపుల భాగస్వామిగా పేరు వినిపిస్తున్న మహమ్మద్ బఘేర్ ఖాలిబాఫ్, యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికాకు సవాలు విసురుతూ వరుసగా ఆన్‌లైన్ పోస్టులు పెడుతున్నారు. అమెరికా- ఇజ్రాయిల్ తమపై అకారణంగా దాడులు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడుల కారణంగా దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను తిరిగి పునరుద్ధరించడానికి నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకోసం దేశవ్యాప్త కార్యక్రమం చేపట్టాలని నిర్దేశించారు. అమెరికా- ఇజ్రాయిల్ తమ దేశంపై కొనసాగిస్తోన్న నీచమైన, దురాక్రమణ దాడులను మొజ్తాబా తీవ్రంగా ఖండించారు. ఇరాన్ అభివద్ధిని విస్తరించడం, ఉజ్వల భవిష్యత్తుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మొత్తంగా అమెరికాను ఎదిరించే సాహసం ఇరాన్ చేస్తోంది. ఇది అమెరికాకు ముఖ్యంగా ట్రంప్‌కు గుణపాఠం కావాలి.

# జగన్.....చపలచిత్త రాజకీయాలు !

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజకీయాలు సూస్తుంటే ..ఇంతటి అపరిపక్వ రాజకీయ నేతను చూసి ఉండమేమో అనిపిస్తుంది. చంద్రబాబు మీద వ్యతిరేకత ఉన్నవారు సైతం రాజధాని విషయంలో వ్యతిరేకించడం లేదు. ఏ విషయంలోనూ స్పష్టత లేని జగన్ ఐదేళ్ల పాటు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేశారు. అతి తక్కువ సమయంలో సిఎంగా ప్రజలు ఆదరిస్తే, దానిని అద్భుత అవకాశంగా తీసుకుని, దార్శనికతను ప్రదర్శించాల్సిన జగన్, తన ఫ్యాక్షన్ రాజకీయతనుజోడించి అభాసుపాలయ్యారు. అధికారంలో ఉండగా మూడు రాజధానులు అంటూ, రాజధాని రైతులను రాచిరంపాన పెట్టారు. అమరావతి ని వేశ్యల రాజధాని అన్నారు. అదో కమ్మ సామ్రాజ్యం అన్నారు. మూడు రాజధానులంటూ ఊదరగొట్టి, అసలు రాజధాని లేకుండా ఐదేళ్ల కాలం గడిపారు. ఇప్పుడేమో మావిగన్ అంటూ జగన్ కొత్త పల్లవి అందుకున్నారు. ఇవన్నీ చూస్తుంటే జగన్‌లో ఓ అపరిచితుడు ఉన్నాడా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. రాజధాని అమరావతి రైతులకు న్యాయం జరగడం లేదంటున్న వ్యక్తి, తన సొంతింట్లో సొంత చెల్లెలికి మాత్రం న్యాయం చ ఏయడం లేదు. హక్కుగా ఉన్న ఆస్తిని పంచడం లేదు. తల్లి చెప్పినా వినడం లేదు. అంతెందుకు రాజధాని విషయంలో ఏం మాట్లాడుతున్నారో ఆయనకైనా అర్థం అవుతందా అన్నది అర్థం కావడం లేదు. మూడు రాజధానులు అన్నారు. అసలు రాజధాని అవసరం లేదంటున్నాడు. మావిగన్ అంటున్నాడు. అంటే చిత్తశుద్ధి, స్థిర సంకల్పం లేని రాజకీయ నేతగా జగన్‌ను చూడాలి. ఇలాంటి వారు అధికారంలో ఉండగా ఎంతగా తెగించారో చూశాం. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానుల పాట పాడిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్.. ఇప్పుడు 'ప్లాన్-బి' పేరుతో కొత్త పల్లవి అందుకున్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ నచ్చకపోతే.. ప్లాన్-బీ కింద మచిలీపట్నం (మా) -విజయవాడ (వి)-గుంటూరు (గన్) నగరాలను రాజధానిగా అభివృద్ధి చేయొచ్చని సెలవిచ్చారు. దీనికి ఎంచక్కా 'మావిగన్' అని పేరు పెట్టొచ్చన్నారు. 'గన్'లో తన పేరు ఉన్నందున, అది నచ్చకపోతే ఇంకోపేరు పెట్టుకోవచ్చని కూడా సలహా ఇచ్చారు. మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు మధ్య 110 కిలోమీటర్ల హైవే ప్రాంతం పరిధిలో 110 ఎకరాల్లో రాజధాని నగరాన్ని ఏర్పాటు చేయొచ్చని జగన్ పేర్కొన్నారు. 'మావిగన్'పై తన అభిప్రాయాన్ని విన్నాక .. రాష్ట్ర ప్రజలు తనతో ఏకీభవిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి మాత్రం ఆచరణ సాధ్యం కాదని తేల్చేశారు. భవిష్యత్తులో తమ ప్రభుత్వం వచ్చాక అసెంబ్లీలో చట్ట సవరణ ద్వారా రాజధానిని మార్చేస్తామని కూడా ప్రకటించారు. గతంలో తుగ్లక్ కూడా ఇలాగే చేశారు. ఇష్టం వచ్చినట్లుగా రాజధానిని మార్చేశారు. ఇప్పుడు జగన్ చేస్తున్న లేదా చెబుతున్నది అలాగే ఉంది. అంతెందుకు అసలు రాష్ట్రాలకు రాజదాని అసవరం లేదని సెలవిచ్చారు. గతంలో ఆయనగారు తాను అంటే సిఎం ఎక్కడ ఉంటే అదే



రాజధాని అన్నారు. దీనిపై మాజీమంత్రి సోమిరెడ్డి సెటైర్లు వేశారు. లాట్రిన్‌లో ఉంటే అదే రాజధాని అవుతుందనుకోవాలా అని ఆన్నారు. రాజ్యాంగంలో దేశ రాజధానిపై నిర్వచనం ఉందే తప్ప.. రాష్ట్రాల రాజధాని ప్రస్తావనే ఎక్కడా లేదని జగన్ చెప్పడం ఆయన అవివేకానికి పరాకాష్టగా చెప్పుకోవాలి. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో చట్ట సవరణ చేసినా నిలువదంటున్నారు. భవిష్యత్‌లో ప్రజాభీష్టం మేరకు ఏర్పడే రాష్ట్రప్రభుత్వం.. రాజధానిని అమరావతి నుంచి మారుస్తూ చట్టసవరణ చేయవచ్చని కూడా సెలవిచ్చారు. అమరావతికి తాను ఏనాడూ వ్యతిరేకం కాదని, అందుకే శాసన రాజధానిగా ఏర్పాటు చేశానని తెలిపారు. అమరావతికి ఏ ఒక్కరూ వ్యతిరేకం కాదని, రాజధాని పేరిట చేస్తున్న అవినీతికే వ్యతిరేకమని చెప్పారు. అమరావతిలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ కంటే తానే ఎక్కువ కాలం కాపురం చేశానని జగన్ చెప్పుకున్నారు. తనకు అమరావతిపై అభిమానం ఉందనేందుకు చంద్రబాబు కంటే ముందుగానే తాడేపల్లిలో సొంత ఇల్లు కట్టుకున్నానని.. ప్రస్తుతం అదే భూమిపై ఉండడమే సాక్ష్యమన్నారు. ఇలా అర్థంపర్థం లేని వ్యాఖ్యలు, వాదనలు జగన్ రాజకీయ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అతనిలోని నిరంకుశ విధానాలు బటయకు వస్తున్నాయి. అధికారంలో ఉంటే ఎంతటి విధ్వంసానికి అయినా తెగిస్తారని ప్రజావేదిక కూల్చివేతతో చూపారు. మద్యపాన నిషేధం పేరుతో మద్యంపై దందా చేశారు. ఒక్కటేమిటి సకల వ్యవస్థలను భ్రష్టు పట్టించి, బటన్ నొక్కుడుతో రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారు. అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారు. విశాఖ భీమిలిలో ప్యాలెస్‌లు కట్టుకుని తన రాజరిక పోకడలను చాటారు. అందుకే ఇప్పుడు జగన్ తననకున్న కాస్తా ఇమేజ్‌ను బజారున పడేసుకున్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించడం ద్వారా వైసీపీతో పాటు జగన్ జాతీయ రాజకీయాల్లో భ్రష్ట చరిత్రను లిఖించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి సంబంధించిన బిల్లును.. వైసీపీ తప్ప అన్ని పార్టీలూ సంపూర్ణంగా సమర్థించాయి. బిల్లును వ్యతిరేకించొద్దు.. మద్దతు ఇవ్వొద్దన్నది తొలుత వైసీపీ తీసుకున్న నిర్ణయం. అయితే కాంగ్రెస్ తెలంగాణ ఎంపీలు సైతం అమరావతికి మద్దతిస్తూ మాట్లాడడంతో వైసీపీ నాయకత్వానికి దిక్కుతోచలేదు. చివరకు వ్యతిరేకిస్తూ ఆ పార్టీ ఎంపీలు వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును విమర్శిస్తూ వైసీపీ లోక్‌సభాపక్ష నేత మిథున్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని గానీ.. ఆ పార్టీ ఎంపీల వాకౌట్‌ను గానీ సభలో ఎవరూ పట్టించుకోలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగుస్తున్న వేళ, అకస్మాత్తుగా బిల్లును తెరపైకి తేవడం.. దానికి ముందే అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి పంపాలని స్వయంగా ప్రధాని కార్యాలయం రాష్ట్రప్రభుత్వానికి సూచించడం.. ఆగమేఘాలపై కూటమి ప్రభుత్వం అత్యవసరంగా అసెంబ్లీని సమావేశపరచి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం.. శాసనమండలిలో పెట్టనవసరం లేదని తేల్చడం.. ఆ వెంటనే కేంద్రం బిల్లును తీసుకు రావడం.. శరవేగంతో జరిగిన ఈ పరిణామాలతో జగన్ ఉక్కిరిబిక్కిరి అయ్యారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓవైపు మతపరమైన, కుటుంబపరమైన వివాదాలు జగన్‌ని చుట్టుముడుతున్న వేళ, ఇప్పుడు అమరావతితో రాజకీయంగా సమాధి తవ్వుకున్నట్లుగానే భావించాలి.




# రామాయణ టీజర్ విడుదల

రణ్‌బీర్ కపూర్ ప్రధాన పాత్రలో నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న సినిమా 'రామాయణ' ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది. హనుమాన్ జయంతి సందర్భంగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు. రాముడి పాత్రలో రణ్‌బీర్ ఆకట్టుకుంటున్నారు. వీఎఫ్ఎక్స్ ఈ టీజర్‌కు హైలైట్ గా నిలిచాయి. సుమారు రూ.4000కోట్లతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. మొదటి భాగం దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రభాస్ ఆదిపురుష్ అంతగా ఆకట్టుకోలేక పోయిన తరవాత వస్తున్న ఈ సినిమాపై భారీగా అంచనాలు ఉన్నాయి. సీతగా సాయిపల్లవి నటిస్తుండగా, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. 'రామాయణ' ప్రాజెక్ట్‌లో భాగం కావడంపై నటుడు రణ్‌బీర్ కపూర్ మీడియా మీట్‌లో మాట్లాడారు. ఇలాంటి అద్భుతమైన చిత్రాల్లో నటించాలని తాను అనుకున్నానని.. తన కల నెరవేరిందన్నారు. 2000లో విజువల్ ఆర్ట్స్‌కు సంబంధించి విదేశాల్లో శిక్షణ తీసుకున్నా. ఓసారి నా మిత్రుడు.. నువ్వు ఏం కావాలనుకుంటున్నావు? అమెరికాలోనే స్థిరపడి వర్క్ చేయాలనుకుంటున్నావా? అని అడిగాడు. మా సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే సినిమాతో అమెరికా వస్తా అని బదులిచ్చా. ఈ సినిమాతో నా కల నెరవేరిందని రణ్‌బీర్ అన్నారు. ఇందులో నటించేందుకు మొదట తాను ఆసక్తి చూపించలేదన్నారు. తండ్రి అయ్యాక తన ఆలోచనా విధానంలో మార్పు వచ్చిందన్నారు. భయాన్ని వదిలి ధైర్యంగా ఈ సినిమాలో నటించేందుకు ముందుకొచ్చానని తెలిపారు.దీపావళి కానుకగా 'రామాయణ' తొలి భాగం ప్రేక్షకుల ముందుకురానుంది.




## వారణాసిలో రాముడు ఎలా ఉంటాడో?

దర్శకధీరుడు రాజమౌళి ప్రస్తుతం టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో 'వారణాసి' అనే భారీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. గ్లోబల్ అడ్వెంచర్‌గా వస్తున్న ఈ సినిమా హాలీవుడ్ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా.. దాదాపు వెయ్యి కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతోంది. ఈ సినిమాను రామాయణాన్ని టచ్ చేస్తూ ఊహకందని విధంగా.. విజువల్ వండర్‌గా రూపొందిస్తున్నాడు రాజమౌళి. దీంతో మహేష్ బాబు రాముడి లుక్ ఎలా ఉంటుందా? అని అంతా ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఇప్పటికే వారణాసి వీడియో గ్లింప్స్ అదిరిపోయింది. తాజాగా బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ నటిస్తున్న 'రామాయణ' సినిమా టీజర్ రిలీజ్ చేశారు. ఇది చూసిన తర్వాత.. వారణాసి రాముడి లుక్ రివీల్ అయితే మాత్రం.. ఇలా ఉండదని అర్థమవుతోంది. రాముడిగా రణ్‌బీర్ కపూర్ లుక్ బాగున్నప్పటికీ.. రాజమౌళి రాముడు ఎలా ఉంటాడా అన్న ఆసక్తి మాత్రం పెరుగతోంది. ఎందుకంటే.. శ్రీరాముడి సీన్ షూట్ తర్వాత.. ఇన్ని రోజుల కష్టానికి ఈ ఒక్క షాట్ చాలు.. అని అనిపించిందని స్వయంగా మహేష్ బాబునే ఓసారి చెప్పుకొచ్చాడు. కాబట్టి.. లుక్స్ పరంగానే కాదు, విజువల్ పరంగాను వారణాసి టాప్ నాచ్ అనేలా ఉంటుందని చెప్పడంలో సందేహం అక్కర్లేదు.

## మా ఇంట్లో ఆంజనేయుడిపై సూర్యకిరణాలు

ప్రత్యేక వీడియో పంచుకున్న మెగాస్టార్ చిరంజీవిఅగ్ర కథానాయకుడు చిరంజీవి ఆంజనేయస్వామికి పరమభక్తుడనే విషయం తెలిసిందే. గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆయన ఒక ప్రత్యేక వీడియోను అభిమానులతో పంచుకున్నారు. తన ఇంటిలోని పూజా మందిరంలో చోటుచేసుకొన్న ఓ అపురూప దృశ్యాన్ని ఈ వీడియోలో చూపించారు. ప్రత్యక్ష దైవం ఆ సూర్య భగవానుడి కిరణాలు మా ఇలవేల్పు హనుమంతుడిని స్పృశిస్తున్న అద్భుతమైన సన్నివేశాన్ని మీతో పంచుకుంటున్నాను' అని ఆయన ఈ వీడియో షేర్ చేశారు. హనుమాన్



జయంతి సందర్భంగా మా పూజా మందిరంలో జరిగిన ఒక విశేషాన్ని మీతో పంచుకోవాలని ఈ వీడియో చేస్తున్నా. ప్రతి సంవత్సరం డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల్లో సూర్యకిరణాలు సప్త వర్ణాలుగా మారి మా పూజా మందిరంలో ఉన్న హనుమంతుడిని స్పృశిస్తూ ప్రసరించడం చూస్తుంటే ఆ అనుభూతిని మాటల్లో చెప్పలేను. ఇటీవల మనం అయోధ్యలో బాలరాముడి నుదిటిపై సూర్యకాంతి పడి మెరిసిన అద్భుతాన్ని చూశాం. అలాగే కోణార్క్, అరసవల్లి దేవాలయాల్లో కూడా సూర్య కిరణాలు భగవంతుడిని తాకే విశేషం అందరికీ తెలిసిందే. అలాంటి దైవానుభూతి మా ఇంట్లోనూ ఆంజనేయుడిని స్పృశించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నా' అని చిరంజీవి తెలిపారు. అనంతరం అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు చెప్పారు.





## డెకాయిట్ మూవీపై ప్రేక్షకుల్లో ఆసక్తి

### అడవి శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్

టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ నటిస్తున్న తాజా చిత్రం 'డెకాయిట్' ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. షనీల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా రివెంజ్ డ్రామా, రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ మేళవింపుగా రూపొందుతోంది. కథ, ట్రీట్‌మెంట్ పరంగా కొత్తదనం చూపించే ప్రయత్నం చేస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది.ఈ చిత్రంలో శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్ నటించడం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై మంచి బజ్‌ను సృష్టించాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఇక తాజాగా సినిమా ప్రమోషన్లలో భాగంగా అడివి శేష్ అభిమానులతో సోషల్ మీడియా ద్వారా ముచ్చటిస్తూ కీలక ప్రకటన చేశాడు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'డెకాయిట్' ట్రైలర్‌ను ఏప్రిల్ 4న విడుదల చేయనున్నట్లు ప్రకటించాడు. ఈ ట్రైలర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు మరింత పెరుగుతాయని మేకర్స్ ధీమాగా ఉన్నారు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. తెలుగుతో పాటు హిందీలో కూడా ఈ సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్, బాలీవుడ్ దర్శకుడు-నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రల్లో కనిపించనుండటం విశేషం. వారి పాత్రలు కథకు బలాన్ని అందించనున్నాయని టాక్ వినిపిస్తోంది. సంగీతాన్ని భీమ్స్ సిసిరోలియో అందిస్తుండగా, టెక్నికల్‌గా కూడా సినిమా ఉన్నత స్థాయిలో ఉండబోతోందని చిత్ర యూనిట్ చెబుతోంది. అడివి శేష్ తన కెరీర్‌లో ఎప్పుడూ కంటెంట్ ఆధారిత సినిమాలతోనే గుర్తింపు పొందాడు. ఇప్పుడు 'డెకాయిట్'తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంటాడా అన్న ఆసక్తి నెలకొంది. మొత్తానికి ట్రైలర్ రిలీజ్‌తో 'డెకాయిట్'పై ఉన్న హైప్ మరింత పెరగడం ఖాయం.

## తెలుగులో తొలి ఎఐ చిత్రం... అంబ ద రివెంజ్

తెలుగు సినీ పరిశ్రమలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికే విధంగా.. కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో రూపొందుతున్న తొలి ఫీచర్ ఫిల్మ్ 'అంబ' ద రివెంజ్' ప్రేక్షకుల ముందుకు రానుంది. సాంకేతిక విప్లవాన్ని తెరపైకి తీసుకువస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. హనుమాన్ విజయోత్సవం సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ చిత్రాన్ని నిర్మాత శ్రీకాంత్ రెడ్డి కుందూరు నిర్మిస్తుండగా.. రాణి మాడిసన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇక జయవర్ధన్ మాడి క్రియేటివ్ డైరెక్టర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. శ్రీ లలితకళా ఫిలిమ్స్, నక్క తోక ఫిల్మ్స్ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. పౌరాణిక ఇతిహాసమైన మహాభారతంలోని శక్తివంతమైన పాత్ర అంబ కథను ఆధారంగా తీసుకుని ఈ చిత్రాన్ని వినూత్నంగా తెరకెక్కిస్తున్నారు. ఆధునిక సాంకేతికతతో పాటు ఏఐ టూల్స్ వినియోగంతో విజువల్స్, పాత్రల రూపకల్పన, కథన నిర్మాణం వంటి అంశాలను కొత్త శైలిలో ఆవిష్కరించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది.




## రణబాలిలో ఇంటెన్స్ లుక్‌లో విజయ్

విజయ్ దేవరకొండ హీరోగా, రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ అనంతపురంలో శరవేగంగా జరుగుతోంది. అయితే, తాజాగా ఈ షూటింగ్ స్పాట్ నుండి ఒక వీడియో లీక్ అయింది. ఇందులో విజయ్ దేవరకొండ మునుపెన్నడూ చూడని విధంగా చాలా ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నాడు. లీకైన ఫుటేజీలో విజయ్ ఉగ్రరూపంతో కనిపిస్తున్నాడు. ముఖ్యంగా ఆయన డైలాగ్ డెలివరీ వాయిస్ మోడ్యులేషన్ పీక్స్‌లో ఉందనే చెప్పాలి. ఊర మాస్ డైలాగులు థియేటర్లలో విజిల్స్ వేయించడం ఖాయమనిపిస్తోంది. ఈ లీక్డ్ వీడియో చూస్తుంటే.. పవర్ ఫుల్ యాక్షన్స్ సీక్వెన్స్ తెరకెక్కిస్తున్నట్టుగా అనిపిస్తోంది. ఈ సినిమాలో విజయ్ బాడీ లాంగ్వేజ్, ఆ యాస ఆయన కెరీర్‌లోనే అత్యుత్తమంగా నిలుస్తాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు. 'ట్యాక్సీవాలా' తర్వాత విజయ్-రాహుల్ సంకృత్యన్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. పైగా ఇందులో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు ఆకాశాన్నంటాయి. అయితే, లీకైన వీడియో చూసి ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నప్పటికీ, చిత్ర బృందం మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ మధ్య వస్తున్న సినిమాలన్నీ కూడా ఇలాంటి లీకుల బారిన పడుతున్నాయి. మేకర్స్ ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న లీకుల బెడద తప్పడం లేదు. కానీ, రణబాలి లీక్ మాత్రం.. ఈసారి రౌడీ హీరో రష్మికతో కలిసి బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్‌ను కొట్టడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.